తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి వాయిదా పడిన 4వ కార్యవర్గ సమావేశము అధ్యక్షులు శ్రీ డి. సురేష్‌బాబు గారి అధ్యక్షతన 23-12-2015 తేదిన హైదరాబాద్ కార్యాలయములో ఉదయము 11:00లకు జరిగినది.

సమావేశంలో ఈ క్రింద పేర్కొన్న సభ్యులు పాల్గొన్నారు:

సర్వశ్రీ

డి. సురేష్‌బాబు, అధ్యక్షులు (3P 1L), వి. వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులు (2P 2A), యమ్. రమేష్, ఉపాధ్యక్షులు (4P), కె.యల్. దామోదరప్రసాద్, గౌరవకార్యదర్శి (4P), కె.వి.వి. ప్రసాద్ (బేకరి ప్రసాద్)(3P 1L), కె.యన్.వి.యస్. గురుమూర్తి(శేషుబాబు), గౌరవసంయుక్తకార్యదర్శి (4P), కొడాలి వెంకటేశ్వరరావు, గౌరవకోశాధికారి(3P 1L), జి. వీరనారాయణబాబు (4P), సి. భరత్‌చౌదరి (3P 1L), వి. నాగినీడు(4P), మోహన్‌వడ్లపట్ల (3P 1L), జె.వి. మోహన్‌గౌడ్ (4P), టి. రామసత్యనారాయణ (4P), టి. ప్రసన్నకుమార్ (4P), వి. సాగర్ (4P), బెక్కం వేణుగోపాల్(4P), యమ్. సుధాకర్ (3P 1A), యు. వెంకటేశ్వరరావు(యల్‌విఆర్)(2P 2L), పి. భరత్‌భూషణ్ (4P), వి. వీరినాయుడు (3P 1A), కె. శివప్రసాదరావు (అలంకార్‌ప్రసాద్)(2P 2L), సిహెచ్. గోవర్ధన్ (3P 1L), ఆర్.వి. భూపాల్‌ప్రసాద్ (3P 1A), టి.యస్. రాంప్రసాద్ (4P), పి. శ్రీనివాసరావు (3P 1L), సి. కళ్యాణ్ (3P 1A), కె. బసిరెడ్డి (3P 1A), బి. శివరామకృష్ణ (2P 1A), కె. రామసుబ్బారెడ్డి (స్పెషల్‌ఇన్‌వైటీ).

**<u>అనుమతి గల సెలవు :</u>**

సర్వశ్రీ పి. కిరణ్ (3P 1A), యేలూరి సురేంద్రర్‌రెడ్డి (2P 2L), యమ్. రాందాస్ (3P 1A), కె. అశోక్‌కుమార్ (3P 1A), బి. మధుసూదన్‌రెడ్డి (2P 2L), యన్. మల్లేష్‌యాదవ్ (3P 1L), బి. రాజేశ్వరరెడ్డి (1P 1L 2A), జి. శివాజీరాజా(1P 2A).

**<u>హాజరు కాని సభ్యులు :</u>**

సర్వశ్రీ ముత్తవరపు శ్రీనివాసబాబు (4A), జి. మహేశ్వరరెడ్డి (2P 2A), పి. సాంబశివారెడ్డి (2P 1L 1A), అల్లుఅరవింద్ (3A), సునీల్ యన్. నారంగ్ (3A), నట్టికుమార్ (3P 1A), జి. సుధాకర్ (2P 2A), ఎ.జి.వి.వి.యన్. సత్యనారాయణ (2P 2A), యమ్. వేణుగోపాల్‌నాయుడు (1P 3A), యస్.వి.వి. సుబ్రమణ్యం (4A), వి. ప్రతాప్‌రెడ్డి (2P 2A), కొల్లి రామకృష్ణ (4A).

**<u>సంతాపము :</u>**

శ్రీ కొండవలస లక్ష్మణరావు, సినీ ఆర్టిస్టు, శ్రీ కృష్ణ, ఎక్స్ ఆఫీస్ అటెండర్, శ్రీ రంగనాథ్, సినీ ఆర్టిస్టు, శ్రీ సత్యమూర్తి, సినీరైటర్, శ్రీ చక్రవర్తి, సినీరైటర్, శ్రీకాశీవిశ్వనాథ్, సినీరైటర్, శ్రీ భరత్, డాన్స్ మాస్టర్ గార్ల ఆకస్మిక మరణమునకు సంతాప సూచకముగా కార్యవర్గము రెండు నిమిషములు మౌనము పాటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపము తెలిపినది.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, విజయవాడకు సంబంధించిన, సి.సి. కెమెరాలు పెట్టడము గాని, ఆఫీసు టైమింగ్స్ పాటించడము గాని, ఒక నెలలోపు చేద్దామని అనుకొనినామని, కాని అవేవి కూడా ఇంతవరకు అమలు కాలేదని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, 4 బ్రాంచీలకు సి.సి. కెమెరాలు మార్చుదామనుకొనినామని, సిస్టమ్‌కు వెళ్ళి, హెడ్ ఆఫీస్‌కు కనెక్ట్ చేద్దామనుకొనినామని, రికార్డ్సు మెయింటైన్ చేయడము గాని, టైమింగ్స్ మెయింటైన్ చేయడముగాని, ఈ నెల నుండి చేద్దామని ఈ విషయములను, ఈ సమావేశములోనే ముందు వివరిస్తామని తెలిపినారు.

**1) మినిట్సును ధృవీకరించుట :**

అధ్యక్షులు మాట్లాడుచూ, పోయిన నెలలో మనము విశాఖపట్నంలో మీటింగు జరుపవలసి వున్నదని, కోరము లేకపోవుట వలన ఆపవలసి వచ్చినదని, మనము ఈ విషయము మీద క్లియర్‌గా వుండాలని, బయట మీటింగ్ పెట్టవద్దనుకుంటే, పెట్టకుండా వుందామని, కోరము లేకుండా మీటింగు పెట్టుకోవడము అనవసరము మరియు ఇతరులకు ఇబ్బందికరమని, మనము మీటింగు పెట్టుకుంటే పగ్గడ్‌బందీగా వుండాలని, తిరుపతిలో మీటింగు పెడితే, దేవుడి దర్శనం వుంది కాబట్టి అందరూ వస్తారని తెలిపినారు.

తదుపరి 3వ కార్యవర్గ సమావేశ మినిట్సును కార్యవర్గము ఆమోదించినది.

**2) అక్కౌంట్సు :**

ఒక సభ్యుడు మాట్లాడుచూ, రూ. 14 లక్షలను ఎపిపి ఫండ్‌లో యఫ్.డిగా ఎందుకు చేసినారని అడిగినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, గెస్ట్‌వింగ్ రెనోవేషన్ టైంలో ఆ అమౌంట్ మెచ్యూర్ అయి వచ్చిందని, అపుడు దానిని గెస్ట్‌వింగ్‌కు ఖర్చుపెట్టి తరువాత మరల ఆ అమౌంటును వీడియో పైరసీలో యఫ్.డి.గా చేసినామని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, గెస్ట్ రూం అనేవి మన మెంబర్ కన్వియన్స్ కోసము పెట్టినామని, ఇపుడు దానిని మేనేజ్ చేయడమే ఇబ్బందిగా తయారయినదని, మెంబర్స్ వాడే దాని కన్నా కూడా, మిస్‌యూజ్ చేయడం ఎక్కువ అయినదని, ఎవరెవరో ఏదో వాడుతునారంటున్నారని, ఇది రాను రాను మంచికన్నా, చెడు అవుచున్నదని, ఇపుడు ఛాంబరు బిజినెస్ కన్నా మిగతా వ్యాపారాలు చేసే విధంగా తయారవుచున్నదని, ఇప్పుడే ఒక కాల్ వచ్చినదని, విజయవాడలో ఏదో జరిగినదని, మన మెంబర్ మీదే మనమే అపోహ పడటం చాలా ఇబ్బందికర విషయమని తెలిపినారు.

ఒక మెంబర్ మాట్లాడుచూ, శ్రీ టి.యస్. రాంప్రసాద్‌కు రూము ఇవ్వలేదన్నారని, వైజాగ్‌లో ఏ లోకల్ మెంబర్ ఎవర్ని అడిగినారు. ఎవరు రూము ఇవ్వలేదు. ఆరోజు అక్యుపెన్సీ పొజీషన్ ఏమిటి అనేది చూడాలని తెలిపినారు.

ఒక మెంబర్ మాట్లాడుచూ, గెస్ట్ రూము మెయింటినెన్స్ మానిటర్ చేసేందుకు మనకు ఏదైనా కమిటీ వున్నదా అని అడిగినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ మనకు హైదరాబాద్, విజయవాడలలో మాత్రమే రూములు ఉన్నవని, మరెక్కడ లేవని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, మనం డిజిటల్ సర్వీస్ వారితో మాట్లాడేందుకు ఒక కమిటీని వేసుకొనినామని, రెండు సం॥లుగా రాని వాళ్ళని, ఏదోవిధంగా రప్పించి మీటింగు పెట్టి వాళ్ళ రేట్లు తగ్గించే విధంగా చేస్తే, రెండు నెలలుగా ఇంతవరకు 'సి' సెంటర్స్ లిస్టు ఫైనలైజ్ కాలేదని, అలానే ప్రతి కమిటీ వుంటుందని, తీసుకొనిన జాబ్‌ను చివరిదాకా ఎవరు తీసుకువెళ్ళడం లేదని, డిజిటల్ వాళ్ళు ఒక నెల పోస్ట్‌ఫోన్ చేస్తే వాళ్ళకు డబ్బులు మిగులుతాయని, వాళ్ళ ఎజెండాలోనికి మనం పడుచున్నామని, మన ఛాంబరులో సగం జిల్లాలకే లిస్టు వున్నదని, మిగతా వాటికి లేదని, వాళ్ళు వుంది, వుంది అంటున్నారు కాని పంపడం లేదని, తను ఎవ్వరిని తప్పు పట్టడం లేదని, మనకు చేపట్టిన జాబ్ కంప్లీట్ చేయడం అనేది వుండాలని, అది రావడం వలన సి-క్లాస్ సెంటర్స్‌లో ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్‌కి రూ. 5,000/- రూ. 10,000/- మిగులుతాయని, కాని ఎవరూ ఏమి చేయడం లేదని తెలిపినారు.

మనకు హైదరాబాద్‌లో, విజయవాడలో, వైజాగ్‌లో గెస్ట్ రూములు ఏవిధమైన తప్పులు జరగకుండా మానిటర్ చేసేందుకు మనకు అన్ని చోట్ల జాయింట్ సెక్రటరీస్ వుంటారని, కాని దానిని ఎవరు ఫాలో చేస్తున్నారని, గెస్ట్‌వింగ్ హౌస్ మానిటర్ చేసేందుకు ఒక కమిటీని వేసేందుకు తనకు ఏమీ అభ్యంతరము లేదని కాని, మనం అది సరిగా అమలు అయ్యేటట్లుగా చూడాలని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, సి.సి. కెమెరాలు పెడితే 90% సమస్యలు పోతాయని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మిగతావి సబ్‌మిట్ చేసినట్లుగా కమిటీస్ కూడా రిపోర్ట్ సబ్‌మిట్ చేయమంటే బాగుంటుందని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, అలాగే అన్ని కమిటీల రిపోర్ట్స్ పెడదామని తెలిపినారు.

ఎవరైనా అక్కౌంట్సు గురించి చెక్ చేయాలనుకుంటే కార్యవర్గముకి ముందు రోజు గాని, కార్యవర్గము రోజు ఒక గంట ముందు గాని ట్రెజరర్‌తో కూర్చొని పరిశీలన చేసుకోవాలని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, హైదరాబాద్ గెస్ట్‌వింగ్‌కు రూ. 29,37,000/- అయినదని, బాత్ రూమ్‌కి రూ. 5,52,000/- అయినవని తెలిపినారు. దీని వివరాలు ఎప్పుడు కావాలన్నా కూడా శ్రీ ఎ.వి. సుబ్బారావుని అడిగి తెలుసుకోవచ్చునని తెలిపినారు.

తదుపరి హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, విశాఖపట్నం మరియు తిరుపతి కార్యాలయముల అక్టోబర్, నవంబర్ నెలల అక్కౌంట్స్‌ను కార్యవర్గము ఆమోదించినది.

**<u>3) వివిధ విభాగముల నివేదికలను ఆమోదించుట :</u>**

**I. <u>ఎగ్జిబిటర్ సెక్టార్ కౌన్సిల్ :</u>**

ఎగ్జిబిటర్ సెక్టారు కౌన్సిల్ 4వ సమావేశపు నివేదికను కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు సమర్పించినారు.

ఎ) 3వ సెక్టారు కౌన్సిల్ మీటింగు మినిట్సును సెక్టారు కౌన్సిల్ ఆమోదించినది.

బి) శ్రీ యమ్. సత్తయ్య, మెసర్స్ శ్రీనివాస టాకీస్, మంచిర్యాల ఎగ్జిబిటర్స్‌ను సెక్టారు మెంబర్స్‌గా కోఆప్ట్ చేసుకొనినట్లుగా తెలిపినారు.

సి) మెసర్స్ సత్యగౌరి థియేటర్, కాకినాడ వారి ఫిర్యాదును కన్సిలియేషన్ కమిటీకి పంపవలసినదిగా కోరియున్నామని, కాని శ్రీమతి జీవితారాజశేఖర్ అండర్ టేకింగ్ లెటర్ ఛాంబరుకు ఇచ్చి వున్నందువలన, కన్సిలియేషన్ కమిటీకి అవసరము లేదని, సెక్టారు కౌన్సిల్ అభిప్రాయపడి గతనెల మినిట్సును ఆమోదించడము జరిగినదని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఛాంబరు అవార్డులు పాస్ చేసి ఇంకా పే చేయని వారు ఛాంబరులో 7,8 మెంబర్స్ వున్నారని, వాళ్ళ అవార్డ్సును సెటిల్ చేయకపోతే ఏమి చేయాలి అనేది మనము చర్చించుదామని, ఆమె లేఖ ఇచ్చి ఉన్నారు కనుక ఇది కూడా దానిలోనికే వెళ్తుందని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఏదైనా ఇష్యూ వుంటే ముందుగా వాళ్ళకు లెటర్ వ్రాయాలని, వాళ్ళు ఇపుడు పే చేస్తాను, అపుడు పే చేస్తాను అని అంటే, కన్సిలియేషన్ కమిటీకి వెళ్ళాల్సిందేనని, అక్కడ నిర్ణయం అవ్వాలని, లేదంటే దానికంటే పై కమిటీకి వెళ్ళాలని, ఈ విధంగా ఒక సిస్టమ్ ప్రకారము జరగాలని లేకుంటే వేరే విధంగా జరుగుతుందని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, ఇంతకు ముందు లెటర్ వ్రాసినామని, దానిని మరలా ఫాలోఅప్ చేస్తామని తెలిపినారు.

సి) మెసర్స్ సౌభాగ్య థియేటర్, జంగారెడ్డిగూడెం వారి థియేటర్‌లో శ్రీ కరటం చంద్రయ్య మరణించినందున వారి స్థానంలో శ్రీ కరటం రాంబాబు పేరు మీదకు బి-ఫారం మార్పు అయినందున వారికి ఛాంబరు సర్టిఫికేట్, ఐడి కార్డు ఇవ్వవలెనని సెక్టారు కౌన్సిల్ రికమెండ్ చేస్తున్నామని తెలిపినారు.

డి) శ్రీ యన్. సుబ్బారావు, కాకినాడ ఎగ్జిబిటర్ వారికి బాకీ వున్నదని, 'అఖిల్' సినిమా నిర్మాతకు లెటర్ పంపినామని, దాని మీద శ్రీ యన్. సుధాకర్‌రెడ్డి నుండి కూడా ఏవిధమైన రిప్లయి రాలేదని, శ్రీ యన్. సుబ్బారావు 'అఖిల్' సినిమాను ఓవర్‌సీస్ రైట్స్ కొనినారని, ఎగ్జిబిటర్‌కు బాకీ వుంటే, ఆ ఎగ్జిబిటర్ బాకీ ఇప్పించవలసినదిగా కోరుతూ లెటర్ పెట్టినారని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, మనం అందరికి లెటర్ వ్రాస్తున్నామని, కాని దానిని సెటిల్ చేయాలి అనే ఆలోచన ఎవరికి వుండటము లేదని, మనం శ్రీ యన్. సుధాకర్‌రెడ్డికి లెటర్ వ్రాసినామని, అతని నుండి మనకు రిప్లయి కూడా లేదని, అసలు ఏమి జరుగుతుందని ఎవరికి కూడా తెలియకపోవడం, ఇలా చాలా కేసులకు జరుగుతున్నదని తెలిపినారు. ఇటువంటివి పార్టీస్ కోపరేట్ చేస్తేనే గాని సెటిల్ అవ్వవని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఛాంబరు నుండి వ్రాసిన లెటర్‌కు రిప్లయ్ రాని వాటి లిస్టు ఒకటి ఇవ్వవలసినదిగా తెలిపినారు. డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అందరూ ఇక్కడ ఉన్నారు కనుక ఈరోజు సాయంత్రం లోపల మీరు అందరూ కూర్చొని 'సి' క్లాస్ సెంటర్స్ లిస్టు తయారుచేసి ఛాంబరులో ఇస్తే జనవరి నుండి అమలు అయ్యేట్లుగా చేద్దామని అధ్యక్షులు తెలిపినారు.

## II. డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ కౌన్సిల్ :

డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ కౌన్సిల్ 4వ సమావేశపు నివేదికను అధ్యక్షులు శ్రీ సి. భరత్‌చౌదరి సమర్పించినారు.

ఎ) మెసర్స్ రామకృష్ణ థియేటర్, పాకాల, చిత్తూరుజిల్లా వారి థియేటర్‌లో 'అఖిల్' 'రుద్రమదేవి' పైరసీ జరిగినదని, కనుక వారి మీద చర్యలు తీసుకొనవలసినదిగా సెక్టారు కౌన్సిల్ కార్యవర్గమును కోరడమైనదని తెలిపినారు. ఆ థియేటర్ మన ఛాంబరు మెంబర్ కాదని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, వారి మీద మనము ఏమి చర్య తీసుకోవాలని మెంబర్స్‌ను కోరినారు. పాకాలలో వున్న రెండు థియేటర్లలో ఆ థియేటర్‌కు సినిమాలు ఇవ్వకుండా మీరు చేయగలరా అని, ఇంతకు ముందు 'ఈగ' సినిమాకు పైరసీ చేస్తున్నపుడు పట్టుకొని వాళ్ళ క్యూబ్, యుయఫ్ఒ, పీకేసి తీసుకువచ్చినామని, 6 నెలల తరువాత మీరు అసోసియేషన్‌లో పెట్టి, ఆ స్టేషన్‌లో సినిమాలు పోతున్నవి కనుక, ఆ స్టేషన్‌కు ఇవ్వమని మళ్ళీ మీరే అడిగి పెట్టిచ్చినారని, కనుక మనము ఏం శిక్ష వేద్దామో తెలుపమని అడిగినారు. వాళ్ళు పైరసీ చేసినారని, ప్రూఫ్ కూడా వున్నదని, కనీసం 1 వారంగాని, 2 వారాలు గాని, 4 వారాలు గాని వాళ్ళు సినిమా వేయకుండా వుండాలని, లేకపోతే వారు పెనాల్టీ అన్నా కట్టాలని, ఆ భయమన్న వాళ్ళకు వుండాలని, మామూలుగా అయితే పైరసీ విషయము తెలిసిన వెంటనే లోకల్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్‌ను ఆ థియేటర్‌ను మూసివేయాలని, కాని వాళ్ళు అది కూడా చేయకపోతే మనం ఈ యాంటీవీడియో పైరసీసెల్ పెట్టడం ఎందుకు, ఇవన్ని చేయడం ఎందుకని అడిగినారు.

వాళ్ళు రెండు నెలల్లో రెండు సినిమాలు పైరసీ చేసినాడంటే, ఇంకా మనం వాళ్ళకి సినిమాలు ఇస్తున్నామంటే మన పైరసీసెల్ ఎందుకని, దీనిని మనం సీరియస్‌గా ఆలోచించాలని, వాళ్ళకి సినిమా ఆపేస్తే, వాళ్ళ మీటింగుకు వస్తాడని, వాళ్ళు మన మెంబరు కాదనుకొనినపుడు మన మెంబర్స్ వాళ్ళకు సినిమాలు ఇవ్వకూడదు కదా అని అడిగినారు.

యుయఫ్ఒ, క్యూబ్‌ల వాళ్ళ వాళ్ళ వాటర్ మార్కింగ్ తోటి ఈ థియేటర్‌లో పైరసీ జరిగినదని తెలిపినారని, ఆ వాటర్ మార్కింగ్‌కు మళ్ళీ మనం ఒక్కొక్క దానికి పదివేలు కడుతున్నామని, అది థియేటర్‌లో తీసినారా, క్యాబిన్‌లో నుండి తీసినారో కనుక్కోవాలని, వాళ్ళకు ఇప్పటి నుండి పండుగకు సినిమా లేకుండా చూడాలని తెలిపినారు.

బి)	మెసర్స్ పరంజ్యోతి ఫిలింస్, శ్రీ బి. సత్యనారాయణగౌడ్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ వారు శ్రీ టి. ప్రసన్నకుమార్ డిస్ట్రిబ్యూటర్ సెక్టార్‌కు రిజైన్ చేసినందువలన వారి స్థానములో తనను నామినేట్ చేయవలసినదిగా కోరుతూ పెట్టిన లెటర్‌ను పరిశీలించి బైలా ప్రకారం చేయవలసినదిగా కార్యవర్గంని కోరడమైనదని తెలిపినారు.

సి)	మెసర్స్ హరిచరణ్ ఫిలింస్, నెల్లూరు వారి శ్రీ ఎ.యమ్. రత్నం ఇవ్వవలసిన బాకీని వారి తదుపరి చిత్రం రిలీజు లోపు ఇప్పించవలసినదిగా కోరుతూ, లెటర్ పెట్టి వున్నారని, దానిని పరిశీలించవలసినదిగా కార్యవర్గముని కోరడమైనదని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, శ్రీ ఎ.యమ్. రత్నంకి లెటర్ వ్రాసినామని, మరలా ఇంకొకసారి రిమైండర్ పంపిస్తామని తెలిపినారు.

డి)	శ్రీ యు. వెంకటేశ్వరరావు (యల్‌విఆర్) సెక్టారు కౌన్సిల్‌కు రాజీనామా చేసినారని, వారి స్థానములో శ్రీ యస్.యల్. రాజమాణిక్యంని రికమెండ్ చేస్తున్నట్లుగా సెక్టారు కౌన్సిల్ తెలియజేసినదని తెలిపినారు.

ఇ)	డిజిటల్ వారు 'సి' సెంటర్స్‌ను డిసెంబర్ 4 నుండి అమలు చేయవలసినదిగా కోరియున్నామని, దానిని పరిశీలించవలసినదిగా కార్యవర్గమును కోరడమైనదని తెలిపినారు.

## III. <u>స్టూడియో సెక్టార్ కౌన్సిల్ :</u>

స్టూడియో సెక్టారు కౌన్సిల్ యొక్క 4వ మరియు 5వ సమావేశపు నివేదికను సెక్రటరీ శ్రీ కె. బసిరెడ్డి సమర్పించినారు.

సెక్రటరీ మాట్లాడుచూ, స్టూడియో సెక్టారులోకి క్రొత్తగా వచ్చే మెంబర్స్ గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఎలక్షన్స్ కోసము వస్తున్నారా, లేక నిజంగా బిజినెస్ కోసము వస్తున్నారా అని, అందుకోసం అన్ని డాక్యుమెంట్స్ సరిగా వుంటేనే మెంబర్‌షిప్ ఇవ్వాలని అనుకున్నామని తెలిపినారు.

మెసర్స్ సంతోషం స్టూడియో వారు అప్లయి చేసినారని, వారు నాలుగు సంవత్సరాల నుండి బిజినెస్ చేస్తున్నామని చెబుతున్నారని, కాని దానికి సర్వీస్‌ట్యాక్స్ రిజిస్ట్రేషన్ లేదని, అందుకోసము దానిని ఆపివేశామని, ప్రొవిజినల్ ఇచ్చినామని తెలిపినారు.

మెసర్స్ 24 కారట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వారికి ప్రొవిజినల్ ఇస్తే, మాకు ప్రొవిజినల్ ఇస్తున్నారేమిటని, అడిగినారని, వారికి ఒక్క కెమెరా తప్ప ఇంక ఏమీ లేదని, మా కమిటీలో కెమెరానే కాకుండా ఇంకా చాలా వుండాలని అనుకున్నారని, ఏమేమి వుంటే స్టూడియో సెక్టారులో మెంబర్‌షిప్ ఇవ్వవచ్చునని ఒక లిస్టు చేసినామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఎలక్షన్స్ అనే విషయం ప్రక్కన పెట్టి, ఇపుడు మనం డిజిటల్‌లోకి వచ్చినామని, దాని ప్రకారము మనము బైలా మార్చుకోవాలని, ఇపుడు అగ్గిపెట్టిలాంటి కెమెరాలతో వచ్చి సినిమాలు తీస్తున్నారని, ఇక్కడ మెంబర్ టు మెంబర్ వచ్చిన సమస్యను సార్ట్ అవుట్ మాత్రమే చేయాలని, చిన్నగా వుండే వాడి పరిస్థితి ఏమిటని ఆలోచించాలని, ఎవరైనా సర్వీస్‌ట్యాక్స్ మెంబర్ కాకపోతే ఇక్కడ వున్న మెంబర్స్‌కి ఎవరికైనా ఇబ్బందా, నాకు అతను కెమెరా ఇస్తున్నాడు, ఎడిటింగ్‌కి ఇస్తున్నాడు, నా డబ్బులు నాకు కడుతున్నాడు, నా సర్వీస్ నాకు ఇస్తున్నాడని, అతను సర్వీస్‌ట్యాక్స్ కట్టి వ్యాపారం చేస్తున్నాడా లేదా అనేది ప్రభుత్వం చూసుకుంటుందని, మన మెంబర్స్‌కి ఏమైనా అన్యాయం జరుగుతున్నదా, మన ప్రొడ్యూసర్స్‌కి వాళ్ళ సర్వీస్ ఇస్తున్నాడా, సర్వీస్ ఇవ్వకుండా డబ్బు తీసుకుంటున్నాడా అనేది ఆలోచించాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఉదాహరణగా తాను ఒక పనికి వెళ్తే, తనకు అతను కెమెరా ఇచ్చి, తనకు 5 లక్షలు బిల్లు వేసినాడని, దాంట్లో సర్వీస్‌ట్యాక్స్ ఇంక్లూడ్ చేశాడో లేదో తెలవదని, అతను సర్వీస్‌ట్యాక్స్ కట్టి వుండకపోతే, రేపు

తన బిల్లు చేక్ చేసినపుడు, తనకి సమస్య వస్తదని, తను కూడా స్క్రూటినీలో పడతానని, సర్వీస్ ప్రొవైడర్ సర్వీస్ ట్యాక్స్ కట్టకపోతే, స్క్రూటినిలో సర్వీస్‌ట్యాక్స్ తీసుకున్న వారికి కూడా సమస్య వస్తుందని, వాళ్ళు తనకు బిల్లు ఇచ్చి, వాళ్ళు బిల్లు చేసుకొనకపోతే సమస్య వస్తుందని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఇక్కడ వున్న మనము చాలా పెద్ద సినిమాలు తీసినామని, జెమిని టి.వి. కి సినిమాలు మనం అమ్ముతున్నామని, వాళ్ళు ఇచ్చే దాంట్లో అన్ని ట్యాక్స్‌లు అని ఇస్తున్నారని, ఇది ఎప్పటికైనా బాంబు పేలినట్లు పేలుతుందని, సర్వీస్‌ట్యాక్స్ కట్టడం లేదని, మనకు ఇవ్వడం లేదని, రేపు ఈ అగ్రిమెంట్లు పట్టుకొని వెళ్ళితే అందరికి ప్రాబ్లమ్ అవుతుందని, కనుక ముందు మనము ప్రొడ్యూసర్స్‌కి తెలియజేయాలని, మీరు జాగ్రత్త పడండి అని తెలియజేయాలి కాని, ఇట్లా చిన్న ఫెసిలిటీస్ వున్న వారిని ఇబ్బంది పెట్టవద్దని లేదంటే బైలా కమిటీ ఒకటి పెట్టి, దాని ప్రకారము చేద్దామంటే చేద్దామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, శ్రీ సి. కళ్యాణ్ చెప్పినదాంట్లో ఒక పాయింట్ వున్నదని, కాని మనము ప్రతిదానికి ఒక వివరణ ఇచ్చుకుంటూపోయి, దానిని ఫాలో అయితే, ఇంక మనకు సిస్టమ్స్ ఎందుకని, అతను ప్రొడ్యూసర్‌కి బిల్లు ఇస్తున్నాడు, కాని ప్రొడ్యూసర్‌కి తెలుసునా, అది సర్వీస్‌ట్యాక్స్‌తో కలిపి వున్నదా, లేక సర్వీస్ ట్యాక్స్ లేకుండా వున్నదా అనేది తెలుసునా? ఆ సర్వీస్ ప్రొవైడర్ ఏదైనా వ్రాసి ఇస్తున్నాడా? క్యాష్ అండ్ క్యారీ చేస్తాను అని అంటే అటువంటి వారిని మనము ప్రోత్సహించాలా? ఒక సిస్టమ్ ప్రకారము మేమందరము ట్యాక్స్ సిన్సియర్‌గా కట్టి మేము బిజినెస్ చేస్తూ, ట్యాక్స్ కట్టకుండా బిజినెస్ చేసే వారిని ప్రోత్సహించుదామా, అది కరెక్ట్‌కాదని, సర్వీస్‌ట్యాక్స్ లేకుండా సర్వీసు తీసుకుంటామని, ప్రొడ్యూసర్ వ్రాసి ఇస్తే, మేము ఒప్పుకుంటామని, ఇక్కడ ఓటు హక్కు అనేది కాదని, కాని మనంకొన్ని కండిషన్స్ పెట్టుకొని, మనమే పైరేటు చేసుకుంటుంటే, మనము ఎక్కడకో వెళ్తున్నామని, మన మెంబర్‌కు కోపరేట్ చేయాలని చెప్పి మనమే పైరేట్ చేస్తున్నామని, దానికి కొంత లిమిట్ అనేది వుంటుందని, అటువంటిదేమీ అవసరము లేదనుకుంటే, మన ఈ సంస్థ అవసరము లేదని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, చివరగా ఇది డైరెక్ట్‌గా గాని, ఇన్‌డైరెక్ట్‌గా గాని, ప్రొడ్యూసర్‌కే చుట్టుకుంటుందని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఒక సభ్యుడు మెంబర్ కావాలంటే బేసిక్‌గా కొన్ని తప్పనిసరిగా వుండాలని, పాన్‌కార్డు, సర్వీస్‌ట్యాక్స్ ఇటువంటివి వుండాలని, అవే లేకపోతే అతను వ్యాపారము ఏమి చేస్తాడు, మనకు ఏం సర్వీస్ చేస్తాడని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, సర్వీస్‌ట్యాక్ లేని మెంబర్‌ను ప్రోత్సహించటము కూడా ఛాంబరుకు ఇల్లీగల్ అవుతుందని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, లా ఆఫ్ ది కంట్రి  ని ఎవరు ఫాలో అవుతారో, వారినే మీరు ఆఫిసియల్‌గా మీ మెంబర్‌గా తీసుకుంటారు అని తెలిపినారు. ఎగ్జిబిటర్ మెంబర్‌కి ఏవిధంగా మనం బి-ఫారం లైసెన్స్ వుంటేనే పర్మిషన్ ఇస్తున్నాము  అదే విధంగా సర్వీస్ ప్రొవైడర్స్‌కి సర్వీస్‌ట్యాక్స్ నంబర్ వుంటేనే, అటువంటి వారికే మెంబర్‌షిప్ ఇవ్వాలి అని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఆ మెంబర్‌కి వ్రాయాలని, సర్వీస్‌ట్యాక్స్ నెంబర్ తీసుకోమని వ్రాయాలని, కొత్త వాళ్ళకి ఈ రూలు పెట్టవలసినదిగా కోరినారు.

సెక్రటరీ మాట్లాడుచూ, మా లిస్టులో ఇవ్వన్ని వున్నవని తెలిపినారు. ఎలక్షన్స్ జరిగిన విధానము తనకు నచ్చలేదని, అవి మార్చవలసిన అవసరము వున్నదని తెలిపినారు. ప్రొడ్యూసర్‌లో కూడా టెంపరరీ మెంబర్‌షిప్ ఇచ్చినట్లు

స్టూడియో సెక్టారులో డిజిటల్‌వింగ్ అని సపరేటు కేటగిరిని ఏర్పాటు చేసి, మిక్సింగ్, డబ్బింగ్, ఎడిటింగ్, డిజిటల్ కలర్ కరెక్షన్, వియఫ్ఎక్స్, యస్‌యఫ్ఎక్స్, యానిమేషన్ మొదలగు వాటి సర్వీస్ ప్రొవైడర్స్‌కు ఒక సపరేట్ వింగ్‌ను ఏర్పాటు చేసి, అటువంటి వారికి మెంబర్‌షిప్ ఫీజు రూ. 2,500/- పెట్టి, అడ్మిషన్ ఫీజు రూ. 5,000/- ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకునేట్లు, చిన్న కెమెరా పెట్టుకొనిన వారు తక్కువ ధరకు వస్తారు కనుక, అటువంటి వారిని కూడా తాము చూస్తామని, అతను క్యాపబుల్ అయితేనే అతనికి ఇస్తామని, కాని అతను కొన్ని సంవత్సరాలు బిజినెస్ ఎస్టాబ్లిష్ చేసి చూపిస్తే, వాళ్ళకు 5 సంవత్సరాలు తరువాత అతను బిజినెస్‌లో వున్నాను అని అన్ని అక్కౌంట్సు చూపిన తరువాత రెగులర్ మెంబర్‌షిప్ ఇవ్వాలి అన్నట్లు తమ స్టూడియో సెక్టారు అభిప్రాయమని తెలిపినారు. ఇది పోయిన నెల స్టూడియో సెక్టారు మినిట్సు అని, ఈ నెల మెసర్స్ శేషాద్రి స్టూడియో, విశాఖపట్నం గురించి మాట్లాడుచూ, అతను చాలా రిచ్‌పర్సను అని, 200 ఎకరాలలో స్టూడియో కడదామనుకుంటున్నాడని, మన ఛాంబరుకు డబ్బులు రావాలి అని, అతని ద్వారా రూ. 30,000/- కట్టించి, ప్రొవిజినల్ మెంబర్‌షిప్ ఇద్దామని తన ఆలోచనని, అది మా కమిటీలో నిర్ణయం వచ్చినదని, మనం ఇట్లా ఎంకరేజ్ చేసుకుంటుపోకూడదని, అతను బిజినెస్ చేసిన తరువాతనే ఇద్దామనుకొనినారని, కనుక ఈ విషయమును పరిశీలించవలసినదిగా కార్యవర్గమును కోరుతున్నానని, ప్రొవిజినల్ మెంబర్‌షిప్ ఇద్దామని తెలిపినారు.

మెసర్స్ 24 కారట్ ఎంటర్‌టైన్‌మెంట్ గురించి మాట్లాడుచూ, అతను చాలా ఇన్‌వెస్ట్ చేసినాడని, అతని దగ్గర ఉన్న కెమెరాలు, మెసర్స్ ఎసియస్ దగ్గర వుండి వుండవచ్చునని, కనుక దానిని కార్యవర్గము నిర్ణయించాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, స్టూడియో కట్టాలి అనుకుంటున్న వారందరికి మనం మెంబర్‌షిప్ ఇవ్వలేమని, అతను కొంత బిజినెస్ చేసి వుండాలని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మెంబర్ టు మెంబర్ ఇంటరాక్షన్ కొరకు ఎవరైనా ఛాంబరుకు వస్తారని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మెసర్స్ సంధ్యా స్టూడియోలో అతను ఇంతకు ముందే వున్నాడని, దాంట్లో ఎక్విప్‌మెంట్స్ అన్ని మూవ్ అవుచున్నవని, కాని ఇది కాక అతను వైజాగ్‌లో 200 ఎకరాలలో స్టూడియో కడదామనుకుంటున్నాడని, దానికి ఇపుడు ప్రొవిజినల్ ఇవ్వవచ్చును కదా అని అడిగినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, అతను స్టూడియో కట్టి, ఓపెన్ చేసి అడిగితే, అపుడు ఇవ్వవచ్చునని, లేకుంటే మేము కడుతున్నామని చాలా మంది వస్తారని, ప్రొవిజినల్ మెంబర్‌షిప్ కూడా అవసరము లేదని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, బైలా ప్రకారము ఎవరైనా రూ. 30,000/- కడితే ఇన్ని రోజులలోపు మనం రిటర్న్ చేయాలని వున్నదని, బైలాకి వ్యతిరేకంగా అది మన దగ్గర వుంచుకున్నామని, అది మరలా డిస్‌ప్యూట్ అవుతుందని, కనుక దానిని చూసుకోవాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఎవరిదైనా మెంబర్‌షిప్ వాలిడ్‌కాకపోతే, వాళ్ళు కట్టిన అమౌంటు వాపసు చేసేయవలసినదిగా తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, అతను ఎపుడు క్యాన్సిల్ చేసుకుంటాడో, ఛాంబరుకు ఎలా తెలుస్తుందని, మెంబర్స్ వాళ్ళే అడగాలని ఛాంబరుని, మాకు మెంబర్‌షిప్ లేదు కనుక, మా అమౌంట్ వాపసు చేయమని అడగాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, బైలాను తాను చూస్తానని తెలిపినారు.

స్టూడియో సెక్టారు సెక్రటరీ మాట్లాడుచూ, తనకు మెసర్స్ అంజనీ మూవీస్, వారు 'కవ్వింత' అనే సినిమా గురించి రూ. 2,00,000/- రావలసి వున్నదని, వారిని ఎన్నిసార్లు అడిగినా కూడా ఇస్తా, ఇస్తా అంటూ దాట వేస్తున్నారని,

వాళ్ళు ఆ సినిమా రిలీజు తేది కూడా పెట్టుకొనినారని, వాళ్ళకు ఫోన్ చేసినా కూడా ఫోన్ ఎత్తడం లేదని, కనుక ఛాంబరు సహాయం చేయాలని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, వారికి ఛాంబరు నుండి లెటర్ కూడా వ్రాసినామని తెలిపినారు.

సెక్రటరీ మాట్లాడుచూ, స్టూడియో సెక్టారులో కొందరు చనిపోయిన వ్యక్తులు వున్నారని, వారి లీగల్ హైయిర్స్ ఇన్ఫరమేషన్ తెప్పించుకొని, చేంజ్ చేయించాలని కొందరు స్టూడియో ఎత్తివేసిన వాళ్ళు కూడా వున్నారని, వారివి కూడా తీసి వేయాలని తెలిపినారు.

## IV. ప్రొడ్యూసర్ సెక్టార్ కౌన్సిల్ :

ప్రొడ్యూసర్ సెక్టారు కౌన్సిల్ యొక్క 4, 5 వ సమావేశపు నివేదికను కార్యదర్శి శ్రీ సాయివెంకట్ సమర్పించినారు.

చిన్న సినిమాలకు థియేటర్స్ కేటాయించుటలో నియమించిన కమిటీలో మరికొంత సభ్యులు ఉండాలని కావున ఆ కమిటిలో ప్రొడ్యూసర్ సెక్టారు కౌన్సిల్‌కు సంబంధించిన ఇద్దరు ఉపాధ్యక్షులను మరియు ఇద్దరు కార్యదర్శులను సభ్యులుగా నియమించాలని సెక్టారు కౌన్సిల్ కార్యవర్గమును కోరుటకు నిర్ణయించడమైనది.

ఎ) 'అర్జున' అనే టైటిల్ నమోదయి ఉన్నందున 'అర్జున పుత్రుడు' టైటిల్‌కు ఆమోదం నిరాకరించడమైనది.

బి) 'సి.యమ్' అనే టైటిల్ ట్రేడ్‌మార్క్ ఉన్నందున సి.యమ్(కామన్ మ్యాన్)' టైటిల్‌కు ఆమోదం నిరాకరించడమైనది.

సి) 'కార్యకర్త' అనే టైటిల్ ట్రేడ్‌మార్కు ఉన్నందున 'నేనే కార్యకర్త' టైటిల్‌కు నిరాకరించడమైనది.

డి) 'జయమాలిని' అనే టైటిల్ మెసర్స్ యస్‌వికె సినిమా వారు క్యాన్సిల్ చేసుకున్నారు. 'జంక్షన్‌లో జయమాలిని' టైటిల్‌ను ఆమోదించే విషయంలో సదరు నిర్మాత ఒకసారి సెక్టారు కౌన్సిల్ అధ్యక్షులను కలిసి మాట్లాడిన పిదప ఆ టైటిల్‌ను ఆమోదించుటకు సెక్టారు కౌన్సిల్ నిర్ణయించడమైనది.

10-11-2015 తేదిన ఛాంబరు గౌరవకార్యదర్శి, గౌరవసంయుక్త కార్యదర్శి, శ్రీ ఇ.వి.యన్. చారి, శ్రీ జె.వి. మోహన్‌గౌడ్, శ్రీ దుర్గా ప్రసాద్‌లతో కలిసి వివరముగా ఈ ఫిర్యాదు గురించి చర్చించడం జరిగిందని, శ్రీ దుర్గా ప్రసాద్ ఈ విషయాన్ని శ్రీ మోహన్ వడ్లపట్ల ఛాంబరులో శ్రీ జె.వి. మోహన్‌గౌడ్ మీద పిర్యాదు ఇవ్వమన్నారని, నాకు ఆయన తప్పుడు సలహా ఇవ్వడం జరిగిందని, ఈరోజున నేను శ్రీ మోహన్‌గౌడ్ మీద పెట్టిన పిర్యాదును వాపసు తీసుకుంటున్నానని, శ్రీ మోహన్‌గౌడ్ నాకు ఎటువంటి నష్టం చేయలేదని అలాగే వారి మీద ఇచ్చిన పోలీసు ఫిర్యాదు కూడా వాపసు చేసుకుంటున్నాని ఛాంబరుకు వ్రాతపూర్వకంగా లేఖ ఇచ్చినారని కావున ఈ విషయాన్ని ఇంతటితో ముగిద్దామని అధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణగౌడ్ సభ్యులకు తెలియజేశారు.

శ్రీ మోహన్‌వడ్లపట్ల ఈ విధమైన ఫిర్యాదులను వేరేవారి ద్వారా ఛాంబరుకు ఫిర్యాదులు చేయించి ఉన్నారని, ఇటువంటి విధానము సరైన పద్ధతి కాదని కావున మరల ఇటువంటివి పునరావృత్తం అయితే శ్రీ మోహన్‌వడ్లపట్ల సభ్యత్వమును రద్దు చేయాలని సభ్యులు అభిప్రాయపడుతూ కార్యవర్గము వారు తగు చర్య తీసుకోవాలని సెక్టారు కౌన్సిల్ నిర్ణయించడమైనది.

ఎ) టైటిల్ కాలపరిమితి ప్రసుతం 6 నెలలుగా ఉన్నదని మరియు ఫిలిం ఛాంబరులో నిర్మాత సభ్యత్వం కొరకు దరఖాస్తు చేసినపుడు నియమ నిబంధనలలో ఒకటిగా ఉన్న రూ. 5 లక్షలు బ్యాంక్ బ్యాలన్స్ ఉన్న స్టేట్‌మెంట్‌ను జతపరచవలసినదిగా ఉన్నదని కావున ఈ నిబంధన తీసివేయాలని అలాగే టైటిల్ కాలపరిమితి 6 నెలల నుండి ఒక సంవత్సరముగా ఉండాలని సెక్టారు కౌన్సిల్ సభ్యులందరు అభిప్రాయపడి ఆ ప్రకారం కార్యవర్గము వారు తగు నిర్ణయము తీసుకోవాలని సెక్టారు కౌన్సిల్ కోరడమైనది.

బి)   శ్రీ అళహరి తాను నిర్మించిన 'నిత్య పెళ్ళికొడుకు' చిత్రం పై రూ. 6 లక్షలు రావాలని ఈ విషయమై జరిగిన సారాంశమును సభ్యులకు తెలియజేసి తనకు న్యాయం చేయవలసినదిగా సెక్టారు కౌన్సిల్‌ను కోరియున్నారు. ఈ ఫిర్యాదును స్టూడియో సెక్టారు కౌన్సిల్‌కు పంపాలని మరియు ఈ ఫిర్యాదుపై తాను మాట్లాడగలనని అయినప్పటికిని కార్యవర్గములో ఈ విషయం చర్చించి తగిన న్యాయం చేయుటకు ప్రయత్నం చేస్తామని అధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణగౌడ్ తెలియజేశారు.

సి)   ఫైటర్స్ వారికి చెల్లించవలసిన బత్తాల గురించి, జిమ్మి జిప్ తదితర విషయములపై ఫెడరేషన్ వారితో వివరముగా చర్చించాలని శ్రీ పల్లికేశవరావు కోరినారు.

కర్ణాటకలో షూటింగ్ జరిగే నిమిత్తమై అక్కడ ఒక ప్యాకేజి ఉందని, ఆ వివరములు పంపగలనని శ్రీ పి. సతీష్‌కుమార్ తెలియజేశారు. ఆ ప్రకారం ఆ వివరములు పరిశీలించి మన ద్వారా కూడా ఒక ప్యాకేజిని అమలు చేయుటకు అవకాశముంటుందని అధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణగౌడ్ పేర్కొన్నారు.

5వ సమావేశపు నివేదికను శ్రీ సాయివెంకట్ సమర్పించారు.

శ్రీ విజయ్‌చందర్ ఆర్థికంగా నిలదొక్కుకోలేని నిర్మాతలకు, దర్శకులకు కొంత స్థలమును కేటాయించి ఉన్నారని అలాగే కేరళ రాష్ట్రంలో అక్కడ ఉన్న థియేటర్స్‌లో టిక్కెట్‌కు రూ. 5/-లు అధికంగా వసూలు చేసి వృద్ధ కళాకారులకు సహాయం చేస్తున్నారని అలాగే ఇక్కడ కూడా రెండు తెలుగు రాష్ట్రాలలో అటువంటి కార్యక్రమాన్ని చేపట్టాలని శ్రీ టి. ప్రసన్నకుమార్ కోరినారు.

సెక్టార్ కౌన్సిల్ లో తీసుకున్న నిర్ణయాలను కార్యవర్గములో చర్చించుచున్నారని ఆ తదుపరి ఆ నిర్ణయాలు సెక్టార్ కౌన్సిల్‌కు తెలియడం లేదని, కావున తదుపరి సమావేశము నుండి కార్యవర్గములో తీసుకున్న నిర్ణయాలను యాక్షన్ టేకన్ రిపోర్ట్‌గా సెక్టార్ కౌన్సిల్‌కు తెలియజేసిన యెడల సభ్యులకు విషయాలు తెలుస్తాయి కావున, ఏకగ్రీవంగా నిర్ణయించి ఆ ప్రకారం తగు చర్య తీసుకోవాలని కోరినారు.

**ఈ క్రింది టైటిల్స్‌ను చర్చించి ఆమోదము నిరాకరించినారు.**

ఎ) "గరుడ" అనే టైటిల్ నమోదయి ఉన్నందున "గరుడాస్త్రం" టైటిల్‌కు ఆమోదం నిరాకరించడమైనది.

బి) "మేము" అనే టైటిల్ నమోదయి ఉన్నందున "మేము సైతం (రెడి టు సాక్రిఫైస్)" టైటిల్‌కు ఆమోదం నిరాకరించడమైనది.

సి) "కిటికిలో చంద్రుడు" అనే టైటిల్ నమోదయి ఉన్నందున "కిటికి" టైటిల్‌కు ఆమోదం నిరాకరించడమైనది.

డి) "లోకనాయకుడు" అనే టైటిల్ నమోదయి ఉన్నందున "నాయకుడు (బర్న్ టు రూల్)" టైటిల్‌కు ఆమోదం నిరాకరించడమైనది.

ఇ) "లైఫ్" అనే సినిమా సెన్సారయినది మరియు "లైఫ్ ఈజ్ 50-50" అనే టైటిల్ నమోదయి ఉన్నందున "ది లైఫ్" టైటిల్‌కు ఆమోదం నిరాకరించడమైనది.

యఫ్) "డార్లింగ్" అనే సినిమా 20-4-2010న సెన్సారయి రిలీజు అయినందున "డార్లింగ్-2" అనే టైటిల్‌కు "డార్లింగ్" సినిమా రిలీజు చేసిన నిర్మాత దగ్గర నుండి నో అబ్జక్షన్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలని సెక్టార్ కౌన్సిల్ నిర్ణయించడమైనది.

జి) "ముంబాయి అనే టైటిల్ నమోదయి ఉన్నందున "ముంబాయి బ్లూస్" అనే టైటిల్‌కు ఆమోదము నిరాకరించడమైనది.

హెచ్) "గట్స్" అనే సినిమా 22-10-2009న సెన్సారయి రిలీజు కానందున "గట్స్" టైటిల్ ఆమోదం నిరాకరించడమైనది. 'గట్స్" సినిమా చేసిన నిర్మాత దగ్గర నుండి నో అబ్జక్షన్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలని సెక్టార్ కౌన్సిల్ నిర్ణయించడమైనది.

ఐ) మెసర్స్ అనురాధ ఫిలింస్ డివిజన్ వారు "హెడ్ కానిస్టేబుల్ వెంకట రామయ్య" అనే టైటిల్ రిజిష్టర్ చేసి యున్నారని, గతంలో ఈ సంస్థ వారు ఒక టైటిల్‌ను రిజిస్ట్రేషన్ కొరకు నమోదు చేయగా ఆ సంస్థ మీద కొన్ని అవార్డులు ఉన్నాయని ఆ టైటిల్‌ను పెండింగ్‌లో ఉంచడం జరిగిందని కావున వారు తిరిగి ఇంకొక టైటిల్‌ను రిజిస్ట్రేషన్ కొరకు వచ్చియున్నారని ఈ విషయం మీద వివరముగా కార్యవర్గములో చర్చించి తగు నిర్ణయమును తీసుకోవాలని సెక్టార్ కౌన్సిల్ అభిప్రాయపడినది.

యఫ్‌యఫ్ఐ, ముంబాయి వారి కార్యవర్గములో మన ఫిలిం ఛాంబరు నుండి కొంతమంది సభ్యులను నామినేట్ చేయవలసి ఉంటుందని, ఆ విధంగా 2016 సంవత్సరమునకు నిర్మాతల విభాగము నుండి శ్రీ సి.యన్.రావు ను పంపించవలసిందిగా కార్యవర్గమునకు తెలియజేసి ఆ ప్రకారముగా తగు చర్య తీసుకోవాలని సెక్టార్ కౌన్సిల్ నిర్ణయించింది.

థియేటర్స్‌కు డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ వారు కంటెంట్ (2కె మరియు 4కె) ఇవ్వకుండా ఇబ్బందులు కలుగచేస్తున్నారని ఈ విషయమై సెక్టార్ కౌన్సిల్‌లో ఉన్న ఒక సభ్యుడు కోర్టుకు వెళ్ళటానికి నిర్ణయించారని, సదరు సభ్యునకు కోర్టుకు అయ్యే ఖర్చులన్నియు ఫిలిం ఛాంబరు వారు ఇవ్వాలని కావున ఆ ప్రకారంగా కోరుటకు సెక్టార్ కౌన్సిల్ నిర్ణయించింది.

టైటిల్ కాలపరిమితి 6 నెలల నుండి ఒక సంవత్సరముగా ఉండాలని సెక్టార్ కౌన్సిల్ సభ్యులందరు అభిప్రాయపడి ఆ ప్రకారం కార్యవర్గము వారు తగు నిర్ణయం తీసుకోవాలని సెక్టార్ కౌన్సిల్ కోరడమైనది.

ఇటీవల ఫిలిం ఛాంబరులో సభ్యత్వములు బాగా తగ్గుచున్నాయని, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో జీవిత సభ్యత్వ రుసుము రూ. 10,000/-గా ఉన్నదని, అందువలన ఎక్కువగా సభ్యత్వములు అక్కడ రిజిష్టర్ అవుతున్నాయని, కావున ఇటీవల బైలాలో అమెచ్యూర్ ఫిలిం మేకర్స్ కింద ఒక కేటగిరిని పెట్టియున్నారని అందుకు రూ. 5,000/- సాధారణ సభ్యత్వంగా ఉంటుందని, బిల్డింగ్ ఫండ్ రూ. 25,000/- లేకుండా కేవలం రూ. 5,000/-లు కట్టిన వారికి సాధారణ సభ్యత్వమివ్వాలని, వారు సినిమా తీసి రెగ్యులర్ మెంబర్‌గా దరఖాస్తు చేసుకున్నప్పుడు బ్యాలన్స్ రూ. 25,000/-లు కట్టి రెగ్యులర్ మెంబర్‌కు ఏ విధమైన రూల్సు వర్తిస్తాయో ఆ రూల్సును వీరికి కూడా అమలుచేయాలని ఈ విధంగా చేసిన యెడల ఛాంబరులో సభ్యత్వం పెరుగుటకు అవకాశం వుంటుందని దీనికి కార్యవర్గము వారు తగు చర్య తీసుకోవాలని సెక్టార్ కౌన్సిల్ ఏకగ్రీవంగా నిర్ణయించడమైనది.

విజయవాడలోని ఫిలిం ఛాంబర్‌లో రిక్రియేషన్ క్లబ్ ఉందని ఆ క్లబ్‌లో ముఖ్యంగా పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు ఆ క్లబ్‌ను వాడుతున్నారని, అటువంటి క్లబ్‌ను హైదరాబాద్ గెస్ట్‌వింగ్‌లోని డైనింగ్ హాల్ పక్కన ఉన్న ప్రదేశములో ఏర్పాటు చేసినట్లయితే నిర్మాతలు వాడుకుంటారని కావున ఈ విషయం మీద కార్యవర్గము వారు తగు చర్య తీసుకోవాలని సెక్టార్ కౌన్సిల్ నిర్ణయించడమైనది.

ఇటీవల విజయవాడ ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో బాగా అవకతవకలు జరిగియున్నాయని ఈ విషయం మీద ఒక కమిటిని కార్యవర్గము వారు నియమించి ఆ కమిటి వెంటనే తగిన విచారణ జరిపించి తగు చర్య తీసుకోవాలని సెక్టార్ కౌన్సిల్ కార్యవర్గమును కోరడమైనది.

ఫిలిం ఛాంబరులో జరిగే కార్యవర్గ సమావేశాలకు ప్రొడ్యూసర్ సెక్టార్ కౌన్సిల్ అధ్యక్షులు మాత్రమే అనుమతిస్తున్నారని, అలా కాకుండా కార్యదర్శులను కూడా ఆ సమావేశాలకు అనుమతించాలని సెక్టార్ కౌన్సిల్ నిర్ణయించి ఆ ప్రకారంగా కార్యవర్గము వారు తగు చర్య తీసుకోవాలని కోరడమైనది.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఆ దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి ఎవరో తనకు తెలవదని, జీవితములో అతనిని కలవలేదు, చూడలేదని, వీరు అందరూ కలిసి ఆ ప్రసాద్ అనే వ్యక్తితో కలిసి కావాలని నా పేరు తెచ్చినట్లుగా తనకు తెలిసినదని, అతని తోటి నాంపల్లి పోలీసు స్టేషన్‌లో తనపై కేసు పెట్టిస్తే, శ్రీ ఇ.వి.యన్. చారి తనకు ఇన్‌ఫర్‌మేషన్ చేసినాడని, శ్రీ మోహన్‌గౌడ్ మీద కేసు ఫైల్ అయినదని తెలిపినాడని, ఆ కేసుకు సంబంధించిన యఫ్.ఐ.ఆర్ తనకు వచ్చినదని, కాపీ పంపిస్తున్నానని, ఇది ఒక వ్యక్తికి అన్యాయం జరిగినది అంటే, ఇపుడు నేనేమి చేయలేనని, సెక్టారు ఛైర్మన్ కూడా కాదని, ఇపుడు కార్యవర్గము మెంబర్ మాత్రమేనని, ఏదైనా చేయగలిగితే ఒక్కసారి శ్రీ సురేష్‌బాబుని కలవమని తెలిపినానని, శ్రీ ప్రసాద్ అనే అతను ఇక్కడకు వచ్చి, గౌరవకార్యదర్శిని కలిసి మాట్లాడినట్లుగా తనకు తెలిసినదని, గౌరవకార్యదర్శి తనను పిలవలేదని, ఒక వ్యక్తి వచ్చి నీ మీద పిర్యాదు చేస్తున్నాడని, తనకు తెలుపను కూడా తెలుపలేదని, ఆ సెక్టారు మీటింగుకు శ్రీ మోహన్‌గౌడ్ వెళ్ళవలసిన పనిలేదని, కాని కావాలని ఆ సెక్టారు మీటింగు వెళ్ళినాడని, కావాలని చెప్పి ఆ రిజల్యూషన్ పాస్ చేసి పంపించినారు. తాను శ్రీ రామకృష్ణగౌడ్ మీద అనేక విషయాల మీద ఫిర్యాదు ఇచ్చినానని, 1) మన ఆఫీసుబాయ్‌ని కౌన్సిల్‌లో తిట్టి, కొట్టినాడని, దానికి ప్రూఫ్ కూడా వున్నదని, రికార్డుతో సహా తను ఫిర్యాదు ఇచ్చినానని, 2) బయటి వ్యక్తుల్ని పిలిపించి, శ్రీ తోటకృష్ణ అనే వ్యక్తిని బెదిరించి (అతను కూడ ఫిర్యాదు ఇచ్చినాడని), శ్రీ రామకృష్ణగౌడ్ తన పేరు మీద కౌన్సిల్ హాల్ బుక్ చేసుకొని, వేరే వ్యక్తుల ఆడియో ఫంక్షన్ చేసినాడని, అది కూడా మీకు పంపించినానని, ఇవన్ని ఫిర్యాదులు నేను పెట్టినానని, శ్రీ దుర్గా ప్రసాద్ అనే వ్యక్తిని తీసుకొని వచ్చి ఇట్లా చేసినారని, శ్రీ మోహన్‌వడ్లపట్ల ఇలా చేస్తున్నాడు, కనుక శ్రీ మోహన్ వడ్లపట్ల ఇంకొకసారి ఇలా చేస్తే అతని సభ్యత్వాన్ని శాశ్వతంగా రిమూవ్ చేయలన్నారని, అతని సభ్యత్వాన్ని రిమూవ్ చేసే గట్స్ మీకు వున్నవా అని, ఇదంతా తప్పు అని, కనుక తన మీద వచ్చిన అభియోగాన్ని మినిట్సు నుండి పూర్తిగా తొలగించాలని, ఇపుడు తాను మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నానని, మన కార్యవర్గ మెంబర్స్ అందరితో శ్రీ రామకృష్ణగౌడ్ చాలా మిస్‌చీఫ్ చేస్తున్నాడని, అతను మన సిస్టమ్‌ను మన ఛాంబరును మిస్‌ట్రీట్ చేస్తున్నాడని, ఫిలిం ఇండస్ట్రీలో ఇల్లీగల్ యాక్టివిటీస్ చేస్తున్నాడని, మెంబర్‌షిప్ తీసుకుంటున్నాడని, అన్ని రకాల మెంబర్‌షిప్‌లు ఇష్యూ చేస్తున్నాడని, కార్డులు ఇష్యూ చేస్తున్నాడని, వాళ్ళందరు వచ్చి ఇక్కడ మనల్ని అడుగుచున్నారని, మన స్టాఫ్‌ని అడుగుచున్నారని, టి.యఫ్.పి.సి అని వుంటే తెలుగు ఫిలిం ఛాంబరు ఆఫ్ కామర్స్ అని అడుగుచున్నారని, కాదు అది తెలంగాణ ఫిలిం ఛాంబరు ఆఫ్ కామర్స్ అని, ఆ సంతకము ఎవరిదో తెలవదంటున్నారని, ఇలాంటివి జరుగుచున్నవని, మన మీద ఇదే శ్రీ సాయివెంకట్, ఇదే శ్రీ రామకృష్ణగౌడ్, ఇదే శ్రీ మోహన్‌గౌడ్ మీరు ప్రెస్‌మీట్ పెట్టి సిస్టమ్‌ను ఎబ్యూజ్ చేశారని, శ్రీ సురేష్‌బాబుని సస్పెండ్ చేయాలని అంటారా, నన్ను, నాపేరును పర్సనల్‌గా తీసినారని, నాపేరును పర్సనల్ తీయవలసిన అవసరం లేదని, తన జీవితంలో ఆ ప్రసాద్‌ని చూడలేదని, తన బాధను, ఎమోషన్‌ను అర్థం చేసుకోవాలని, అధ్యక్షుల వారిని కోరినారు. శ్రీ రామకృష్ణగౌడ్ మీద తప్పకుండా చర్య తీసుకోవాలని కోరుచున్నానని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, పేరు తీసినారని, తాను అపుడు లేనని, తాను ఏనాడు శ్రీ సురేష్‌బాబును సస్పెండ్ చేయాలని అనలేదని, అది యుట్యూబ్‌లో వుంటుంది, తాను అలా అని వుంటే దేనికైనారెడీ అని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, శ్రీ మోహన్‌వడ్లపట్ల మీద మినిట్సులో వ్రాసినదంతా తొలగించవలసినదిగా తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, ఇంతకు ముందు కార్యవర్గములో గొడవ అయినపుడు, తాను పిలిపించి మాట్లాడినానని, అపుడు నీ పేరు లేదని, తరువాత వాళ్ళు మీరు ఇవ్వమన్నారని చెప్పినారని, దాని ప్రకారంగానే వాళ్ళు లెటర్ కూడా ఇచ్చినారని, ఆరోజు ఈ ఇష్యూ క్లోజ్ అయిపోనదని, తరువాత తను శ్రీ మోహన్‌గౌడ్‌కి ఇష్యూ క్లోజ్ అయిపోయినదని, కనుక ఇక ముందు దీని గురించి ఏమి మాట్లాడవద్దని చెప్పినానని, కానీ ప్రాసెస్ ప్రకారము ఏదైనా

ఇష్యూ వచ్చి క్లోజ్ అయితే, అంతవరకే సెక్టారులో చెప్పాలని, దాని మీద మరలా చర్చించవలసిన పని లేదని, ఇది రెండు మీటింగులలో ఇంతకు ముందే అయిపోయినదని, ఇది ఛాంబరులో క్లోజ్ అయినదని, వాళ్ళకు కూడా తెలుసునని, కానీ, ఈ ఇష్యూలు ఇగో మీద వస్తున్నవని, చాలా టైం ఈ చర్చల మీదే వేస్టు అవుచున్నదని, దీనిని ఇంతటితో ముగించాలని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, కార్యవర్గ మెంబర్స్ కూడా సెక్టారు మీటింగులకు వెళ్ళవచ్చునని రూలింగ్ ఇవ్వవలసిందిగా అధ్యక్షుల వారిని కోరినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, నాన్ మెంబర్స్ తప్పించి, కార్యవర్గ సభ్యులు ఎవరైనా సెక్టారు మీటింగులకు వెళ్ళవచ్చునని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, అమెచ్యూర్ మెంబర్‌షిప్ రూ. 5,000/- కట్టి ఎన్ని సినిమాలు అయిన తీసుకొని, రెగ్యులర్ చేయాలంటే రూ. 25,000/- కట్టి రెగ్యులర్ మెంబర్‌షిప్ ఇచ్చేట్లుగా తమ ప్రపోజల్ అని దానిని అమలు చేయాలని కోరినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఈ విషయము బైలాలో వున్నదని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, అమెచ్యూర్ మెంబర్ అంటే కన్‌ఫ్యూజ్‌లో వున్నారని, అది ఫుల్‌లెన్త్ ఫ్యూచర్ ఫిలిం అని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, రూ. 25,000/- బిల్డింగ్ ఫండ్ తీసుకొని, అమెచ్యూర్ మెంబర్‌ను రెగ్యులర్ లైఫ్ మెంబర్ చేయమని అడుగుచున్నామని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, అలాగే చేద్దామని తెలిపినారు.

సెక్టారు కౌన్సిల్ సభ్యులు ఒకరు డిజిటల్ వారు కటెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నందులకు కోర్టుకు వెళ్ళుతానని చెప్పినారని, అతను వచ్చి సెక్రటరీతో మాట్లాడి డిసైడ్ చేయమని తెలిపినారు.

మెసర్స్ అనురాధా ఫిలింస్ డివిజన్ వారి మీద అవార్డు పాస్ చేసి వుండటము వలన, వారు టైటిల్ రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో వుంచినారని, మనకు 5 అవార్డులు పాస్ అయి వున్నవని, తెలిపి వాటిని వివరించారు.

శ్రీ పి.యస్.ఆర్.కె. ప్రసాద్‌కు, మెసర్స్ హరి పిక్చర్స్, నెల్లూరు వారికి మధ్య ఒక డిస్‌ప్యూట్ ఉన్నదని, వారు చాలా మీటింగులకు రాలేదని, మీటింగు వచ్చిన తరువాత ఒక అమౌంట్ ఫిక్స్ చేసినారని, కాని అతను ఆ అమౌంట్‌ను ఆరు నెలల తరువాత ఇస్తాను అని అంటున్నాడని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, అతను అవార్డు పాస్ అయిన తరువాత చెక్కు ఇచ్చినాడని, ఇపుడు అతను లెటర్ పెట్టినాడని, తను ఇబ్బందులలో వున్నాను, ఇంకొక 6 నెలలు టైం కావాలని అడిగినాడని, దానికి మనం ఇప్పటికే 6నెలలు గడిచినది. ఇంకా 6 నెలలు ఇవ్వడం కుదరదని, మనం లెటర్ పెట్టినామని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, మనం ఒకసారి అవార్డు పాస్ చేసిన తరువాత, 6 నెలలని, ఒక సంవత్సరం అని టైం అడుగుచూ వుంటే, ఏమి చేయాలి అనేది కార్యవర్గములో డిసైడ్ చేద్దామని, లేకపోతే 18% లేక 25% ఇంటరెస్ట్ వేస్తే తప్ప ఇది కాదని తెలిపి అవార్డును చదివినారు.

1) మెసర్స్ స్రవంతి మూవీస్ వారికి మెసర్స్ పిరమిడ్‌సాయిమీర వారు రూ. 30 లక్షలు కట్టవలసినదిగా (ఫిలిం 'రెడీ') అవార్డు పాస్ అయివున్నదని, ఇపుడు మెసర్స్ సాయిమీర వారు లేరని, అందుకు అదినడుస్తుందని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, దాంట్లో రూ. 15 లక్షలు మెసర్స్ స్రవంతి మూవీస్‌కి వెళ్ళాలని, రూ. 15 లక్షలు శ్రీ దిల్‌రాజుకి వెళ్ళవలసి వున్నదని, తను పాత లెటర్స్ రిఫర్ చేయించి ఇంకొకసారి లెటర్ వ్రాద్దామని తెలిపినారు.

2) మెసర్స్ సానా క్రియేషన్స్, మెసర్స్ వెజ్ ఇండియా, ముంబాయి వారికి రూ. 4.5 లక్షలు కట్టవలసినదని అవార్డు పాస్ అయివున్నదని, ఫిలిం 'అభిమాని' అది కూడా పెండింగ్‌లో వున్నదని తెలిపినారు.

3) మెసర్స్ ఎవర్‌షైన్ ఫిలింస్ ప్రై.లి., ముంబాయి వారు శ్రీ సాయి సూర్య మూవీస్ వారికి రూ. 2,50,000/- + రూ. 50,000/- ఇన్సియల్‌గా చార్జీ క్రింద కట్టవలసినదిగా (ఫిలిం 'సారీ నాకు పెళ్ళయింది') అవార్డు పాస్ అయి వున్నదని, వాళ్ళ ట్రేడ్స్‌లో వున్నారు, ముంబాయి వారికి లెటర్ వ్రాసి ఫాలోప్ అవుచున్నామని తెలిపినారు.

4) మెసర్స్ అనురాధ ఫిలింస్ డివిజన్ వారు మెసర్స్ రవి ప్రసాద్ యూనిట్ వారికి ఇవ్వవలసిన రూ. 6,40,250/- లను (ఫిలిం 'ప్రేమించాను నిన్నే') రూ. 5 లక్షలు ఇచ్చేట్లుగా అవార్డు పాస్ అయివున్నదని, అది ఇంకా పే చేయలేదని అది ఇంకా పెండింగ్‌లో వున్నదని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, అపుడు సెటిల్ చేసేందుకు పెట్టిన మీటింగులో శ్రీ చెంగయ్యా రాలేదని, అందువలన అది పెండింగ్‌లో ఉన్నదని తెలిపినారు.

5) మెసర్స్ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలింస్, మెసర్స్ అంబికా సినీ పిక్చర్స్, ఏలూరు వారికి 'ఈనాడు, హిస్' సినిమాలకు కట్టవలసిన రూ. 7,94,526/- కట్టవలసినదిగా అవార్డు పాస్ అయివున్నదని, అది ఒకటి పెండింగ్‌లో వున్నదని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఇది శ్రీ టి. భరద్వాజ్ టైంలో కార్యవర్గము శ్రీ టి. భరద్వాజ్‌ని కూర్చోబెట్టి సెటిల్ చేయమని తెలిపినదని, శ్రీ టి. భరద్వాజ్ రూ. 2 లక్షలకు డిసైడ్ చేసినారని, కాని మెసర్స్ అంబికా వాళ్ళు అంగీకరించలేదని, దాంతో అది పెండింగ్ పడినదని, శ్రీ టి. భరద్వాజ్ నోట్ రాసినది, లేనిది మినిట్సు చూస్తే తెలుస్తుందని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, మనము చాలా కష్టాల తోటి ఇద్దరు పార్టీలను తీసుకువచ్చి, ఒక తేది ఫిక్స్ చేసి, అందరి మెంబర్స్ తోటి మీటింగులు పెట్టి, తరువాత అవార్డు డబ్బులు కట్టకపోతే, వీళ్ళ మీద మనం ఏం యాక్షన్ తీసుకోవాలని, ఇక్కడ మెంబర్‌షిప్ ఇవ్వకపోతే, తెలంగాణా ఛాంబరులో అవుతాడని అంటున్నారని, దానికి మనం ఏం చేస్తామని, మనం తెలంగాణా ఛాంబరును అడుగుదామని, మన నిర్ణయంకు రెస్పాండ్ అవ్వమని అడుగుదామని తెలిపినారు.

ఒక మెంబర్ మాట్లాడుచూ, మాట్లాడుచూ, వెనియన్ కేసు ఒకటి వున్నదని, మన దగ్గర మెంబర్ గాని, ఏమి అవకుండా వుండి, కేరళ హైకోర్టు ప్రకారము, మనం చేయపోయిన, కోర్టు నుండి తీసుకువచ్చి మనం చేసే విధంగా ఒక సిస్టమ్ వున్నదని, అందుకని తెగే దాకా లాగకుండా వుండేట్లుగా చూడాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, అందుకే అడుగుచున్నానని, మనం ఒక మెంబర్ మీద అవార్డు ఇస్తున్నామని, అతను మనీ కట్టకపోతే మనం ఏం చేద్దాము అని, మనం రెండు పార్టీలు అర్బిట్రేషన్‌కు ఒప్పుకుంటేనే మనం నిర్ణయం పెడుచున్నామని, మొన్న శ్రీ పరుచూరి ప్రసాద్, శ్రీ జి. హరి కేసులో చాలా అసహనముగా ఉన్నదని, రూ. 13 లక్షలకు చాలా మీటింగులు పెట్టి చివరకు అవార్డు ఇస్తే, ఇంకా 6 నెలలు ఒక సంవత్సరం అంటుంటే మనం ఏం చేద్దామని, మనం వన్‌సైడ్‌గా చేస్తున్నామా, లేక మనం సరిగా చేయలేకపోతున్నామో, మనకు సిసిఐ అనే భయం తోటి ఏం చేయలేకపోతున్నామా అనేది డిసైడ్ చేసుకోవాలని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మాట్లాడుచూ, మనం లెటెస్ట్ బైలాలో అర్బిట్రేషన్ క్లాజ్ పెట్టినామని, పాత దానికి లేదని, ఆ రెండు చూసుకోవాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఇపుడు శ్రీ గుణశేఖర్, మెసర్స్ అభిషేక్ ఫిలింస్ మధ్యన నడుస్తున్నదని, అది ఇపుడు కాదని, ఎందుకంటే, మన వాళ్ళే ఒకసారి ఒకవైపు, ఇంకొకసారి ఇంకొకవైపు వుంటున్నారని, శ్రీ గుణశేఖర్‌కు మన గురించి ఏమి భయము లేదని, మెసర్స్ అభిషేక్ ఫిలింస్‌కి భయం లేదని, ఇద్దరికి లేనపుడు మనం ఇక్కడ ఏమిటని,

శ్రీ గుణశేఖర్ బ్రదర్ వస్తున్నాడు కాని సంతకము చేయడం లేదని, శ్రీ గుణశేఖర్ తరువాత సినిమా తీస్తాడని, దానిని మనం ఆపగలమా, శ్రీ గుణశేఖర్ ఫిలిం తీస్తున్నానంటే ప్రొడ్యూసర్ కూడా ఒప్పుకుంటాడని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మన ఛాంబరులో అవార్డు ఇచ్చి పాస్ అయినదానిని స్టూడియో సెక్టారు వారు వాయిలేట్ చేసినపుడు ఏమి చేసినారని అడిగినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఇపుడు ఏదైనా పాస్ అయివుంటే, ఛాంబరు ఆఫిషియల్‌గా సపోర్ట్ చేయకూడదని తెలిపినారు. ఒక్కొక్క కమిటీ ఒక్కొక్క సంవత్సరము ఏదేదో పాస్ చేస్తుంటారని, ఇలా మనం నిర్ణయం ఇచ్చి, కోర్టుకి వెళ్ళినవి కూడా తీసి పెట్టవలసినదిగా తెలిపినారు. ఫోర్స్ ఉన్న చోట, ఆ హీట్‌లో అన్ని చేయించుకుంటున్నారని, లేకపోతే అలా సాగిపోతూ వున్నదని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఒవర్‌సీస్ శ్రీ సుబ్బారావు కడతామన్న డబ్బును కట్టే విధంగా చూడాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఇటువంటి డ్యూస్ అన్ని తీసి, మనం ఏవిధంగా రికవరీ చేసి ఎంతో కొంత మనీ ఎలా ఇవ్వగలమో చూడాలని తెలిపినారు. ఒక్కొక్క కేసులో మనము ఏమి యాక్షను తీసుకొనగలము చూడాలని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, మనం ఒక నిర్ణయం తీసుకొని పాస్ చేసి, మీకు తెలియజేసిన తరువాత, మీ అన్ని సెక్టారులు కోపరేట్ చేయాలని, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్స్ అందరూ స్టాండ్ అయి చేయగలిగితేనే ఇది అవుతుందని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఇటువంటి టైటిల్ రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వెంటనే ఇటువంటివి రెడ్‌ఫ్లాగ్ పెట్టాలని, దానిని ఇంకేమీ చేయవద్దని, ఆ సమాచారము, ఆ ప్రొడ్యూసర్ గాని, డిస్ట్రిబ్యూటర్‌కి గాని, పాస్ చేసేట్లుగా మనం ఒక సిస్టమ్ చేద్దామని, మన దగ్గర వున్న కేసులు, వాళ్ళ దగ్గర వున్న కేసులు, మనం తెలంగాణా ఛాంబరుకు వ్రాసి మనం టేకప్ చేసి చూద్దామని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, టైటిల్స్‌ను 6నెలలు నుండి ఒక సంవత్సరము చేయమని అడుగుచున్నారని, టైటిల్స్‌లో గేమ్స్ ఆడుచున్నారని, ఒక ప్రొడ్యూసర్ అన్ని పార్ట్-2లు రిజిస్టర్ చేస్తున్నాడని, 'కిక్-2','అలామొదలైంది-2','డార్లింగ్-2' అతను ఆవిధంగా 10 టైటిల్స్ చేసినాడని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఒరిజినల్ ప్రొడ్యూసర్ వస్తే, అతనికి ఇస్తున్నామని, ఒరిజినల్ ప్రొడ్యూసర్ ఒక సంవత్సరము దాకా రాకపోతే వేరే వాళ్ళకు ఇస్తున్నామని తెలిపినారు. ఒక సంవత్సరము అనేది చాలా టైం ఇచ్చినామని, ఒక సంవత్సరము తరువాత కూడా నోఅబ్జెక్షన్ అంటే ఎలాగని, అది హిట్ అయిన సినిమా అయితే, ఆ ప్రొడ్యూసర్ ఒక సంవత్సరములోపు 2 సినిమాలు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, అలా చేస్తున్న ప్రొడ్యూసర్స్‌ని పిలిచి అడిగితే ఛాంబరు రూలు ప్రకారము చేస్తున్నానని అనినాడని, అతని ఆలోచన సరిగాలేదు కాబట్టి కార్యవర్గముకి పెట్టినామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఒక ఫిలిం సూపర్‌హిట్ అయితేనే గదా ఆ ఫిలిం-2 అని పెడుచున్నారని, అందుకని ఆ సూపర్‌హిట్ అయిన ఆ ప్రొడ్యూసర్‌కి ఆ మాత్రం రైట్స్ వుంచి 2 అనే టైటిల్ పెట్టుకునేవారిని ఫస్ట్ తీసిన ప్రొడ్యూసర్ నుండి నోఅబ్జెక్షన్ తెచ్చుకోవాలని పెట్టవలసినదిగా తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, ఇతని పేరు శ్రీరాములు అని, ఇతనికి 2007లో ఇతనికి మెంబర్‌షిప్ ఇచ్చినారని, ఇతను మేనేజర్ పేరు మీద అథారిటీ చేసినాడని, అతను ఒక డబ్బింగ్ సినిమా చేసినాడని, అతను 'మిరపకాయ-2', 'మేము వయస్సుకు వచ్చాము-2' 'ప్రేమకథాచిత్రం-2' 'అలా మొదలయినది-2' 'ఈరోజుల్లో-2''3జిలవ్-2' 'బస్‌స్టాప్-2' అనే టైటిల్స్ చేసినాడని, అసలు ఈ విషయము బయటకు వచ్చినది 'ప్రేమకథాచిత్రం-2' అనేది కోర్టుకు వెళ్ళినదని, దానిని ఎలా ఇవ్వగలరు అని శ్రీ మారుతి వేసినారని, దాని తరువాత ఇంకొక టైటిల్ విషయములో ఇలా వచ్చి, ఇతని

గురించి చూస్తే, ఇవన్నీ బయటపడినవని, ఇతనిని పిలిచి అడిగితే, అతను నేను ఛాంబరు రూల్సు ప్రకారమే చేశానని తెలిపినాడని, ఇటువంటి వారి వలన మనకు ఉపయోగము లేదని, ఇది చాలా న్యూసెన్స్‌గా వున్నదని, ఇట్లా చాలా మంది వుండి వుంటారని, మనం యాక్షన్ తీసుకొనకపోతే మాత్రం ఇది కంటిన్యూ అవుతుందని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, 2 అని ఎవరైనా పెట్టుకోవాలనుకుంటే, మొదటి వారి దగ్గర నుండి నోఅబ్జెక్షన్ తెచ్చుకుంటేనే ఇవ్వాలని పెట్టాలని తెలిపినారు. టైటిల్ రిజిస్ట్రేషన్ అనేది ముంబాయిలో, చెన్నయ్‌లో, తెలంగాణాలో చేసుకొనవచ్చునని, అన్ని చోట్ల కూడా 1 సంవత్సరము అనే వున్నదని, మన దగ్గర 6 నెలలు వుండటము వలన సమస్య అవుతున్నదని, కనుక అన్ని చోట్ల ఒకే విధంగా వుండేట్లుగా చేసి, ఆ సిస్టమ్ ప్రకారము వెళ్ళుదామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఎవరూ కూడా చెన్నయ్, ముంబాయి వెళ్ళి టైటిల్ రిజిస్టర్ చేసుకోరని, మనము ఇక్కడ 6 నెలలు పెట్టి రూ. 500/- చేసినామని, ఒక సంవత్సము చేసేట్లయితే, దాని ఫీజు పెంచవలసినదిగా తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, తెలంగాణా ఫిలిం ఛాంబరు మనకు పారలల్‌గా రన్ అవుచున్నదని, ఇక్కడ సమస్య వస్తున్నదని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, రూ. 1000/- పెట్టి ఒక సంవత్సరము వుండేట్లు పెట్టమని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మన రూలు ఫాలో అవమని, మనం తెలంగాణా ఛాంబరును రిక్వెస్ట్ చేద్దామని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, మనం వాళ్ళతో మాట్లాడదామని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, మెసర్స్ రెడ్ కార్పెట్ రీల్ అనే సంస్థ పార్టనర్‌షిప్‌లో ఉన్నదని, ఈ సంస్థలో ముగ్గురు పార్టనర్స్ వున్నరని, వారి సంస్థలో మేనేజింగ్ పార్టనర్‌ని ప్రొపైటర్‌గా చేయమని, మిగతా పార్టనర్స్ లెటర్స్ ఇచ్చి వున్నారని, దానికి సంబంధించిన కాపీ జత చేసినారని, వారి సంస్థను పార్టనర్‌షిప్ నుండి ప్రొపైటర్ చేయమని లేఖ వ్రాసినారని తెలుపగా లీగల్ పొజీషన్‌గా దానిని చేయవచ్చునని సభ్యులు తెలిపినారు.

మెసర్స్ జివియస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ మెంబర్‌షిప్‌ను 2012లో రెగ్యులరైజ్ చేసినారని, వారు మెంబర్‌షిప్ తీసుకొనినపుడు వారి ఇంటి పేరు కవిత ఇంజేటి అని వున్నదని, ఇపుడు వారికి పెళ్ళి అయినందువలన వారి ఇంటిపేరు కవిత తన్నీరుగా మార్చవలసినదిగా కోరినారు అని తెలుపగా, కార్యవర్గము ఆమోదించినది.

**<u>సిమిలారిటీ టైటిల్ :</u>**

ఎ) 'ఆత్మ' అనే టైటిల్ వున్నదని, ఇపుడు 'బూతాత్మ' అనే టైటిల్‌ను కార్యవర్గము ఆమోదము తెలిపినది.

**<u>4) సభ్యత్వ ధరఖాస్తులు :</u>**

*నవంబర్ మరియు డిసెంబర్ నెలలో వచ్చిన అప్లికేషన్స్ కార్యవర్గం ఆమోదం తెలిపినది.*

**<u>Producer Provisional Life Memberships :</u>**

1. M/s. Divine Motion Pictures, Palakollu. -Mg. Partner : Yerramsetty Vijay
2. M/s. EL Salvador Films, Hyderabad. - Pro : Vedala Henry
3. M/s. Ever Green Creations, Hyderabad. - Pro : Madhuri Bollu
4. M/s. Greeshmaa Arts, Visakhapatnam. - Pro : Y. Jeevan Kumar
5. M/s. Hanu Charan Creations, Bhimavaram. - Pro : G. Satyanarayana
6. M/s. Maahir Ali Film Productions, Nellore. - Pro : Moula Ali Sheikh
7. M/s. Nakshatra Entertainments, Cuddapah. - Pro : Kalluru Sudheer Reddy
8. M/s. Perravaly Art Productions, Eluru. - Pro : P. Ratnamanikyam

9. M/s. Prajwal Arts, K. Pedapudi. - Pro : K. Tirumanadham

10. M/s. Sai Samhitha Creations, Mudigonda. - Pro : Surapalli Venkatarao

11. M/s. Shri Kamakshi Multi Media Entertainments, Vij. - Pro : K. Pardhasaradhi

12. M/s. Shree Krishna Creations, Hyd. - Pro : Gouru Krishna Prasad

13. M/s. Sri Kanchammatalli Cine Productions, Karthali. - Pro : Paila Devadas Reddy

14. M/s. Suryodaya Films, Vijayawada. - Pro : Gali Suryanaraya Reddy

15. M/s. Tanvi Films, Bangalore. - Pro :C.R. Manohar

16. M/s. Team I Creations, Tuni. - Pro : Koppoju Madhusudhana Rao

17. M/s. Vajra Sree Films, Tadepalligudem. - Pro : Maridi Srinivasa Rao

18. M/s. Vihari Cinema House Pvt. Ltd., Hyd. - Mg. Director : Garlapati Ramesh

**Others :**

1. M/s. Sridevi Movies, Hyderabad అనే సంస్థ పార్టనర్‌షిప్‌లో ఉన్నది. వారు పార్టనర్‌షిప్‌ను క్యాన్సిల్ చేస్తూ డీడ్ మరియు ఫర్మ్ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసినట్లు డాక్యుమెంట్స్ సమర్పించినారు. వారిని పార్టనర్‌షిప్ నుండి ప్రొప్రైటర్ చేయమని లేఖ పెట్టియున్నారు. అందుకు కార్యవర్గము ఆమోదము తెలిపినది.

**Producer Provisional Life Memberships :**

1. M/s. A To Z Group of Movies, Kakinada. - Pro : M. Koteswara Rao

2. M/s. First Copy Pictures Prakashraj Productions, Hyd. - Partner : Ramjee Narasimhan

3. M/s. Pixel Dreams (India) Pvt. Ltd., Inkollu. - Mg. Director : Chrukuri Sudhakar

4. M/s. Potluri Group Pictures, Hyderabad. - Pro : Dinesh Kumar Potluri

5. M/s. Pujyasrita Creatives, Visakhapatnam. - Pro : Vijayaraghavan Ambati

6. M/s. The Film Factory, Hyderabad. - Pro : Pradeep Nagachandra .Y

7. M/s. Veekshith Media, Hyderabad. - Pro : M. Nageswara Rao

**Producer Amateur Film Makers Memberships :**

1. M/s. Karthikeya Productions, Visakhapatnam. - Pro : P. Ramana Yadav

2. M/s. Bunty Arts, Hyderabad. - Pro : Soma Jedsonraju

**Producer Regular Life Memberships :**

1. M/s. Bhaskara Group of Media, Narasapoor. - Pro : D. Bhasar Yadav

2. M/s. Bailupati Mohan Art Productions, Bangalore. - Pro : Bailupati Mohan

3. M/s. CK Entertainments Pvt. Ltd., Hyderabad. - Director : C. Kalyan

4. M/s. Devas Media & Entertainment Pvt. Ltd., Hyd. - Mg. Dir : Shyam Devabhaktuni

5. M/s. Purandhareswari Films, Hyderabad. - Pro : Veera Prasad Neelam

6. M/s. Sree Subha Swetha Films, Hyderabad. - Mg. Partner : C. Kalyan

7. M/s. Sri Sri Sri Shirdi Sai Movies, Visakhapatnam. - Pro : S.J. Bala Subramanyam

8. M/s. Venkatesh Movies, Hyderabad. - Pro : Venkatesh Agayya Balsaniwar

**Distributor Regular Life Membership :**

1. M/s. Sai Chandra Films, Cuddapah. - Pro : S. Narasimha Prasad

**Others :**

1. M/s. Red Karpet Reels, Hyderabad అనే సంస్థ పార్టనర్‌షిప్‌లో ఉన్నది. ఆ సంస్థలో ముగ్గురు సభ్యులు పార్టనర్స్ ఉన్నారు. వారి సంస్థలో మేనేజింగ్ పార్టనర్‌ని ప్రొప్రైటర్ చేయమని మిగతా పార్టనర్స్ లెటర్స్ ఇచ్చియున్నారు. మరియు డీడ్ డిసాల్వ్ చేసిన కాపీ సమర్పించినారు. వారి సంస్థను పార్టనర్‌షిప్ నుండి ప్రొప్రైటర్ చేయమని లేఖ పెట్టియున్నారు, దానికి కార్యవర్గం ఆమోదం తెలిపినది.

2. M/s. G.V.S. Entertainments, Hyd. 2012లో మెంబర్‌షిప్ రెగ్యులరైజేషన్ చేసియున్నారు. వారు మెంబర్‌షిప్ చేసినపుడు వారి ఇంటిపేరు కవిత ఇంజేటి అని వున్నది. ఇపుడు వారికి పెళ్ళి అయినందున వారి ఇంటిపేరు మార్పు చేసి కవిత తన్నీరు గా ఛాంబరు సర్టిఫికేట్, ఐడికార్డు ఇవ్వవలెనని లేఖ పెట్టియున్నారు. దానికి సంబంధించిన ఓటరు ఐడి, ఆధార్ కార్డు సమర్పించియున్నారు, అందుకు కార్యవర్గం ఆమోదం తెలిపినది.

**5) టైటిల్ ధరఖాస్తులు :**

నవంబర్ మరియు డిసెంబర్‌లో వచ్చిన టైటిల్స్‌ను కార్యవర్గము ఆమోదం తెలిపినది.

| నెం. | సంస్థపేరు | | టైటిల్ పేరు |
|---|---|---|---|
| 1. | జెమిని ఫిలిం సర్క్యూట్ | - | ప్రేమగోల |
| 2. | శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఇండియా ప్రై.లి. | - | ఆరడుగుల బుల్లెట్ |
| 3. | శ్రీసింహవాహిని మూవీస్ | - | అధ్యక్ష |
| 4. | జెమిని ఫిలిం సర్క్యూట్ | - | ఆట మొదలైంది |
| 5. | ఆర్.జె. సినిమాస్ | - | భలే భలే దెయ్యానివే! |
| 6. | షిరిడిసాయి క్రియేషన్స్ | - | బంగారు తెలంగాణ |
| 7. | సూపర్ మూవీస్ | - | బాబు ఒక రాంబాబు |
| 8. | స్టార్ట్ కెమెరా పిక్చర్స్ | - | బలవంతుడు నాకేమని |
| 9. | సి.వి. ఆర్ట్స్ ప్రై.లి. | - | దొర |
| 10. | బండ్రెడ్డి తిరుపతిరావు నాయుడు క్రియేషన్స్ | - | దర్శకుడు (హిజ్ ప్యాషన్-హర్ లవ్) |
| 11. | ఆనంద్ సినీ చిత్ర | - | ఏక్ లోకల్ ప్రేమకథ |
| 12. | శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ | - | ఫీల్ మై లవ్ |
| 13. | రాగిణి మీడియా ఎంటర్‌ప్రైజెస్ | - | గోన గన్నారెడ్డి |
| 14. | ఆర్.జె. సినిమాస్ | - | గజిని దెయ్యం |
| 15. | ట్వంటీ ఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రై.లి. | - | గరుడ |
| 16. | శ్రీసాయి సీతారామ ప్రొడక్షన్స్ | - | ఇష్క్‌లో రిస్క్ (కోటి రూపాయలు) |
| 17. | కళాదీపిక సినీ క్రియేషన్స్ | - | జంగ్లీ |
| 18. | ఆర్ పి ఎ క్రియేషన్స్ | - | జక్కన్న |
| 19. | అమృత ప్రొడక్షన్స్ | - | కొబ్బరిమట్ట (ది లీవ్స్ ఆఫ్ ఎ ఫ్యామిలి మ్యాన్) |
| 20. | సుజాత ఆర్ట్స్ | - | కరుణామయుడు-2 |
| 21. | తెలుగు సినిమా క్రియేషన్స్ | - | కోపం |
| 22. | సూపర్‌హిట్ సినీ మిడియా | - | కలిసుందాం కండీషన్స్ అప్లయి |
| 23. | సుప్రభాత సినీ క్రియేషన్స్ | - | కొత్తా దేవుడండీ! |
| 24. | ఇంద్రలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. | - | కొంచెం ఫన్ కొంచెం రన్ (లైఫ్ గోస్ ఆన్) |
| 25. | సిల్వర్ స్క్రీన్ మూవీస్ | - | కౌసల్య సుప్రజ రామా! (లవ్ స్టోరీ) |
| 26. | భాస్కర అండ్ భాస్కర్ క్రియేషన్స్ | - | లాఫింగ్ బుద్ధ |
| 27. | జి.కె. సినిమాస్ | - | లవ్ చెయ్యాలా వద్దా? |
| 28. | సాయి వెంకట్ గ్లోబల్ మిడియా | - | మంచు కురిసే వేళలో |

29. బుద్ధ భగవాన్ క్రియేషన్స్ - మోసగత్తెలు (ఓ దెయ్యం కథ)
30. ఎక్సెల్లా క్రియేషన్స్ - మాయావి
31. భారతీయం ఆర్ట్స్ - మన రాజధాని
32. పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్ - మ్యూజిక్
33. మ్యాట్నీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. - మా ఊరి రామాయణం
34. సూర్య మూవీస్ - ఆక్సిజన్
35. ఆనంద్ సినీ చిత్రం - ఒక హీరో వందమంది విలన్లు
36. దసక్షరాయ ఫిలింస్ - ఓ అమ్మాయి క్రైం స్టోరి
37. మురారి ఫిలింస్ - పవర్ ఆఫ్ డ్యాన్స్
38. బి.జి. వెంచర్స్ - ప్యూర్ లవ్
39. తెలుగు సినిమా క్రియేషన్స్ - పంచుకుందాం..రా!
40. మారుతీ టీమ్ వర్క్స్ - రోజులు మారాయి
41. గోగోగగో ఫిలిం మేకర్స్ - రాక్ స్టార్ (లవ్ స్టోరీ)
42. శ్రీ అనురాధ ప్రొడక్షన్స్ - రంభ లీల - ఇంద్ర గోల
43. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. - రాయబారి
44. మై డ్రీమ్స్ అసోసియేషన్స్ - రాజధానిలో ఓ ఇల్లు
45. యస్ వి కె సినిమాస్ - రాజుగారి అమ్మాయి
46. లలితశ్రీ కంబైన్స్ - రైతు రాజధాని
47. కిరణ్ స్టూడియోస్ - 16+
48. 24 క్రాఫ్ట్స్ - సరికొత్తగా
49. ది వన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ - సఖి
50. ప్రియా ఆర్ట్ ఫిలింస్ - సమతానురాగం (స్త్రీలను గౌరవిద్దాం)
51. ఎ.కె.యస్. ఎంటర్‌టైన్‌మెంట్స్ - శరభ
52. సూపర్‌హిట్ సౌదామిని & మోడ్రన్ సినిమా కంబైన్స్ - తొక్కుడు బిళ్ళ
53. హైదరాబాద్ ఫిలిం ఇన్నోవేటివ్స్ ప్రై.లి. - యూనిఫాం
54. ఉషాకిరణ్ ఫిలింస్ - వసుంధర
55. ప్లాటినం స్టూడియోస్ - యువర్స్ లవింగ్లీ
56. యన్ వి ఆర్ కె ఆర్ట్ క్రియేషన్స్ - యంగ్ టైగర్ (రెడీ టు అటాక్)
57. భువనేశ్వరి సినీ ఆర్ట్స్ - ఆకారం (ఎ స్ట్రక్చర్ ఆఫ్ గోస్ట్)
58. వాసుటీం ఇంటర్‌నేషనల్ - భారతీయం (ఎక్స్‌ప్లోర్ ద అన్‌ఎక్స్‌ప్లోర్డ్)
59. గోపికృష్ణ మూవీస్ ప్రై.లి. - దందా
60. శ్రీ వెంకటేశ్వర సూపర్ మూవీస్ - డా॥ చక్రవర్తి
61. లక్కీ ఆర్ట్స్ - గాయత్రి
62. క్రియేటివ్ బ్రైన్స్ - నేను గాంధి కాదు (ఐయామ్ నాట్ గాంధి)
63. కె.ఆర్. ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా - ఒక్క అడుగు
64. కె.ఆర్. ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా - విశాల నేత్రాలు
65. భువనేశ్వరి సినీ ఆర్ట్స్ - ఆకారం (ఎ స్ట్రక్చర్ ఆఫ్ గోస్ట్)

***<u>డిసెంబర్ నెల టైటిల్స్ :</u>***

| నెం. | సంస్థపేరు | | టైటిల్ పేరు |
|---|---|---|---|
| 1. | శ్రీ రంజీత్ మూవీస్ | - | కళ్యాణ వైభోగమే (ఒన్ లైఫ్ ఒన్ సెలబ్రేషన్) |
| 2. | హను చరణ్ క్రియేషన్స్ | - | క్షణక్షణం అనుక్షణం |
| 3. | శ్రీ కంచమ్మ తల్లి సినీ ప్రొడక్షన్స్ | - | రెండక్షరాలు |
| 4. | రత్నా సెల్యూలాయిడ్స్ (ట్రాన్‌ఫర్డ్ ఫ్రం మెసర్స్ సి.వి. ఆర్ట్స్ ప్రై. లి.) | - | దొర |

| | | | |
|---|---|---|---|
| 5. | సోలార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ | - | ఎ స్టోరి ఆఫ్ మిసెస్ యామిని చైతన్య |
| 6. | శ్రీ లక్ష్మి ప్రసన్న మూవీస్ ప్రై. లి. | - | అసెంబ్లీ రౌడీ |
| 7. | సన్ టచ్ ప్రొడక్షన్స్ | - | అన్నపూర్ణ డొక్కా సీతమ్మ |
| 8. | ఆనందం అకాడమీ | - | ఆకతాయి |
| 9. | శ్రీ శ్రీనివాస ఆర్ట్ క్రియేషన్స్ | - | ఆమె కోరిక (ఇక కేకే కేకా) |
| 10. | అన్వి క్రియేషన్స్ | - | బిక్కీ (బీకమ్స్ ఏ గాడ్) |
| 11. | సాయి వెంకట్ ఎంటర్‌టైన్‌మెంట్ | - | భద్రం బీకేర్ ఫుల్ బ్రదరూ |
| 12. | గ్రీష్మ ఆర్ట్స్ | - | బిగ్ బజార్ (లాట్స్ ఆఫ్ థ్రిల్) |
| 13. | బ్లూ సార్ట్ మూవీస్ | - | బాయ్‌ఫ్రెండ్స్ V/s గర్ల్ ఫ్రెండ్స్ (కొట్టుకు చావొద్దు) |
| 14. | డి.వి. సినీ క్రియేషన్స్ | - | బ్రాండ్ అంబాసిడర్ |
| 15. | శ్రీ తారకరామ పిక్చర్స్ | - | బ్రాహ్మణ |
| 16. | డివైన్ మోషన్ పిక్చర్స్ | - | బ్రహ్మ (బర్న్ టు రూల్) |
| 17. | శ్రీ లక్ష్మి గణేష్ మూవీస్ | - | భూతాత్మ |
| 18. | లక్కీ మీడియా | - | సినిమా చూపిస్త మావ - 2 |
| 19. | చల్లా క్రియేషన్స్ | - | చిట్టి - 2.0 |
| 20. | యల్ ఎ టాకీస్ | - | ఛ నిజమా |
| 21. | మారుతీ టాకీస్ | - | ధైర్యే సాహసే లక్ష్మి |
| 22. | శ్రీ లక్ష్మి ప్రసన్న మూవీస్ ప్రై. లి. | - | దుమ్మురేపుతాం |
| 23. | మజ్ను ఫిలింస్ | - | డిటెక్టివ్ బలవాన్ |
| 24. | అమృత సాయి ఆర్ట్స్ | - | D/o కట్టప్ప |
| 25. | వెంకటరమణ క్రియేషన్స్ | - | డాక్టర్ ఫర్ స్వచ్ఛభారత్ |
| 26. | వాసు ఎంటర్‌టైన్‌మెంట్స్ | - | ఫ్లవర్స్ |
| 27. | శ్రీ శ్రీనివాస ఆర్ట్ క్రియేషన్స్ | - | ఇల్లాలి కోరికలు |
| 28. | చింబు సినీ ఆర్ట్స్ | - | ఇది నాదిరా |
| 29. | కనకదుర్గ ఆర్ట్స్ | - | ఇండియన్ |
| 30. | సొమ్మి ఫిలింస్ | - | జింతాత్త (గేమ్ ఆఫ్ లవ్) |
| 31. | స్టూడియో గ్రీన్ | - | జస్ట్ 36 |
| 32. | యస్.వి. మూవీస్ | - | జెండా |
| 33. | మైత్రి మూవీ మేకర్స్ | - | జనతా గ్యారేజ్ (కన్నడ) |
| 34. | మైత్రి మూవీ మేకర్స్ | - | జనతా గ్యారేజ్ (తమిళ్) |
| 35. | పవన్ మనీ క్రియేషన్స్ | - | కాలకేయ కాశీయాత్ర |
| 36. | భాస్కరా గ్రూప్ ఆఫ్ మీడియా | - | కుటుంబ కథా చిత్రమ్ |
| 37. | శ్రీ భావన ఫిలింస్ | - | కీచురాళ్లు |
| 38. | మాహిర్ అలి ఫిల్మ్ ప్రొడక్షన్స్ | - | కిస్మత్ కింగ్ |
| 39. | యల్.వి.ఆర్. ప్రొడక్షన్స్ | - | కాకతీయుడు |
| 40. | మరియం ఎంటర్‌టైన్‌మెంట్స్ | - | క్రాంతి |
| 41. | ది డ్రీమ్స్ కంపెనీ | - | లేచిపోదాం రా.... |
| 42. | శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్ | - | లోకల్ |
| 43. | అరుణోదయ ఫిలిం వర్క్స్ | - | లేపాక్షి |
| 44. | దేవాస్ మీడియా&ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. | - | లే లే నా రాజ |
| 45. | వనితాస్ డ్రీమ్ లైన్ | - | మా ఆవిడకు చెప్పద్దు (ప్లీజ్) |
| 46. | వనితాస్ డ్రీమ్ లైన్ | - | మా ఆయనకు చెప్పద్దు (ప్లీజ్) |

47. లక్కీ మీడియా - మంత్రిగారి అల్లుడు
48. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (ప్రై) లి. - మహాలక్ష్మితో పెళ్ళికి దూరం 150 కి.మీ
49. వారాహి చలన చిత్రం - మనమంత (వి ఆర్ ఆర్ వన్)
50. థియేటర్ ఆర్ట్స్ - మహానగరంలో మాయగాడు
51. జనం ఎంటర్‌టైన్‌మెంట్స్ - మృగశిర
52. సాయి సంహిత క్రియేషన్స్ - మన్యం
53. శ్రీ ఓబులేశ్వర ప్రొడక్షన్స్ - మదగజరాజ
54. సిరి సినీమా - మేడ మీద అబ్బాయి
55. బాలాజి సిల్వర్ స్క్రీన్స్ - మృగబలి (అండర్ ద యాక్ట్ ఆఫ్ నిర్భయ)
56. చరిత చిత్ర - మసాలా మూవీ
57. లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ - మయూర సుందరి
58. చైతన్య ఆర్ట్ క్రియేషన్స్ - నల్ల వాయన్ సాంబారిచద నార వాయన్ తింగురాన్ (తమిళ్)
59. చైతన్య ఆర్ట్ క్రియేషన్స్ - నల్ల వాయన్ నార వాయన్ (తమిళ్)
60. అను ఫిలింస్ - నా ప్రేమ
61. శ్రీ కరుణాలయం ప్రొడక్షన్స్ - నా శ్వాస నీతోనే
62. ఎ.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ (ఇ) ప్రై. లి. - 123
63. మదర్ ఇండియా మూవీస్ - 00:00 ఎ.యమ్
64. బిగ్ విగ్ మూవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ - ఓ పిల్లా నీ వల్లా
65. గ్లోబల్ క్రియేషన్స్ - పంచ్
66. శ్రీ భావన ఫిలింస్ - ప్రేమకోసమై వలలో పడెనే (పాపం పసివాడు)
67. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆర్ట్ క్రియేషన్స్ - పుడింగి (బై బర్త్)
68. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్రియేషన్స్ - పంతం
69. ముప్పాక్రాంతి చిత్ర పతాకం - పక్క సీట్లో అమ్మాయి
70. చంద్రకళా ఆర్ట్ క్రియేషన్స్ - పంతులు గారి అమ్మాయి (ప్రేమకథ)
71. గౌతమ్ కాన్‌సెప్ట్ - పెదవిదాటని మాటొక్కటుంది
72. శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్ - రావణ
73. శ్రీ బాలాజి ఆర్ట్ క్రియేషన్స్ - రక్షక్ (ది సేవియర్...)
74. అఖిలేంద్ర ఆర్ట్ క్రియేషన్స్ - షాజహాన్
75. గుడ్‌విల్ సినిమా - స్నేహానికొక్కడు
76. సౌజన్య పిక్చర్స్ - సిగ్నల్ (మరణం దాటే వంతెనలున్నాయా)
77. వీరభద్ర ప్రొడక్షన్స్ - సమరయోధుడు
78. భూమిజ సినిమా - శికారు
79. శ్రీ గణనాథ గ్రీన్ సినిమాస్ - 2016 తులాభారం
80. మెహర్ బాబా క్రియేషన్స్ - తప్పు రాంగ్ (కండిషన్స్ అప్లై)
81. స్టూడియో గ్రీన్ - 24
82. ఆర్.పి.జి. ప్రొడక్షన్స్ - తింగరబుచ్చి (ఏ టెర్రర్)
83. సానా క్రియేషన్స్ - 2005లో ఓ ప్రేమకథ
84. రేష్మాస్ ఆర్ట్స్ - వల్లీ
85. ఉమ క్రియేషన్స్ - వర్షంలో ఒక రాత్రి
86. రాజా మూవీస్ - వదలను
87. ఆర్.కె. ఫిలిం మేకర్స్ - ఎవరివి ఆ కళ్ళు

***తిరుపతి బిల్డింగ్ గురించి :***

అధ్యక్షులు మాట్లాడుచూ, తిరుపతి ల్యాండ్ గురించి మాట్లాడుచూ, చాలా కష్టం తోటి తిరుపతి బిల్డర్ శ్రీ సురేష్‌ని పట్టుకొనినామని, అతను తిరుపతి నుండి షిఫ్ట్ అయి, చెన్నయ్‌లో ఏదో పని చేసుకుంటున్నాడని, అది శ్రీ వెంకట్రామన్ అల్లుడు శ్రీ సుజయ్ అను అతను, ఇతను కలిసి చేస్తున్న ప్రాజెక్ట్‌అని, అతను చెప్పిన దానిని బట్టి, మన మెంబర్ శ్రీ పురందర్ డీల్ మాట్లాడినాడని, తను రూ. 2,200/-లకు తాను కొనుక్కుంటానని, నేను ఎంతకు ఇచ్చుకుంటానో నీవు ప్రక్కన పెట్టేసుకోమని చెప్పి, శ్రీ టి. భరద్వాజ్ వున్న పిరియడ్‌లో ఛాంబరుకు వచ్చి రూ. 2,700/- అని చెప్పినాడని, మన వాళ్ళు అక్కడికి వెళ్ళి చూసి ఒక రూ. 100/- తగ్గించి, ఇది రూ. 2,600/-కి వాలీడ్ అని డిసైడ్ చేసి, మనకు రెండు ఫ్లోర్స్, కౌన్సిల్‌కి ఒక ఫ్లోర్ అని మాట్లాడుకొని ఇచ్చినారని, ఇక్కడ మనం డబ్బు ఇస్తుంటే రూ. 2,600/-కి రూ. 2,200/- మధ్య వుండే తేడా డబ్బును అతను తీసుకునే వాడని, శ్రీ పురందర్ అనే అతను మనకు మూడు ఫ్లోర్స్ అమ్మిన తరువాత, 4వ ఫ్లోర్ సౌత్ ఇండియా ఛాంబరుకు, 5వ ఫ్లోర్ కర్నాటక ఫిలిం ఛాంబరుకు అమ్మించి పెడతానని చెప్పినాడని, అది డీల్ మిస్ అయినదని, బిల్డింగ్ ఓనర్ ముందుగా బిల్డింగ్‌ను ఫ్లాట్స్‌గా చేద్దామనుకున్నాడని, మనం గెస్ట్‌హౌస్‌లకు కావాలనేటప్పటికి, ఇపుడు అతనికి పైన ఫ్లాట్స్ అయ్యి, క్రింద గెస్ట్ హౌస్‌లు అవడం వలన, ఆ పైప్‌లైనులు, ఎలివేషన్స్, కన్‌ఫ్యూజ్‌తోటి కట్టడం ఆగడం మొదలయినదని, మన వాళ్ళు ఇక్కడ ఏదో జరుగుతుందని తెలిసి, ఒక కమిటీలాగా వెళ్ళి శ్రీ యన్.వి. ప్రసాద్‌తో వెళ్ళి మళ్ళీ దానిని రీ నెగోషేట్ చేసి, ఆ రూ. 2,600/-ని, రూ. 2,150/- రూపాయలు చేసి నాకు గెస్ట్‌హౌస్‌గా ఫినిష్ చేయమని చెప్పినారని, శ్రీ పురందర్ తిరుపతిని వదిలివేసి చెన్నయ్‌కు వెళ్ళిపోయినాడని, అపుడపుడు వస్తున్నాడని, ఇపుడు ఆ బిల్డర్ చెపుతున్నది, ఈ సైట్ ఎయిర్‌పోర్ట్‌కి 7కి.మీ, సిటీకి 7కి.మీ దూరంలో వున్నదని, ప్రస్తుత టైంలో అక్కడ మీటింగులు అవి అక్కడ పెట్టడం కష్టం అవుతవని తిరుపతి వాళ్ళు అంటున్నారని, బిల్డర్ మీకు కావాలంటే ఫ్లాట్స్‌గా కన్వర్ట్‌చేసి, 4 చొప్పున మొత్తం 12 ఫ్లాట్స్‌గా కన్వర్ట్ చేసి ఇస్తానని, మీరు అమ్ముకుంటే అమ్ముకొండి, అట్టి పెట్టుకుంటే అట్టి పెట్టుకొండి అని, తాను అద్దైనా చేసి ఇస్తానని, లేదంటే మీరు గెస్ట్‌హౌస్‌గా చేయమంటే, తాను కష్టపడి గెస్ట్‌హౌస్‌గా చేసి ఇస్తానని, ఆ శ్రీ పురందర్ ఇంతవరకు తన దగ్గర నుండి ఇంతవరకు రూ. 22 లక్షలు తీసుకొనినాడని, దానిని మీరు ఇప్పించగలరా అని అడిగినాడని, నేను అతని మీద పోలీసు కేసు వేయగలను గాని, అతని నుండి అమౌంట్ ఇపుడు ఎలా ఇప్పించగలనని చెప్పినానని, అతను థియేటర్ మూసుకొని వెళ్ళిపోయినాడని, బిల్డర్ చాలా కష్టం తోటి ఇది పూర్తి చేసేందుకు చూస్తున్నాడని, అతనికి ఇంకా మార్జిన్ లేదని, రూ. 2,150/-కి వచ్చి రీపీట్ వున్నదని, ఇపుడు మనము ఆ బిల్డింగ్‌ను 12 ఫ్లాట్స్‌గా తీసుకుందామా లేక గెస్ట్‌హౌస్‌గా కన్వర్ట్ చేసి తీసుకుందాము అని ఇపుడు మనము నిర్ణయము తీసుకోవాలని, డబ్బు సేఫ్, ఆస్థి వున్నదని, లీగాల్టి కూడా వున్నదని, మేము ఇంకొకటి కూడా ఆలోచించినామని, ఆ బిల్డింగ్ మొత్తంను రెంట్‌కు ఇవ్వవచ్చునని, అక్కడ ఛీఫ్ మినిస్టర్ శ్రీ చంద్రబాబునాయుడుగారు ఐ.టి.ని ప్రకటించినారని, కనుక అక్కడ త్వరలో ఐ.టి వచ్చే హడావుడిగా వున్నదని, కనుక తరువాత దానికి లైఫ్ వుండవచ్చునని, బిల్డర్ అయితే అక్కడ ఫ్లాట్స్‌కి అయితే బాగుంటుందని చెప్పినాడని, గెస్ట్‌హౌస్ అయితే మీరు రన్ చేసుకుంటారో లేదో మీ ఇష్టమని, మీరు ఏది చేసి ఇవ్వమంటే అది చేసి ఇస్తానని చెప్పినాడని, కొత్త సంవత్సరములో సెక్రటరీ, నేను వెళ్ళి చూసి వద్దామనుకుంటున్నామని, ఫ్లాట్స్‌గా అయితే మనకు 8, కౌన్సిల్‌కు 4 వస్తవని, ఫ్లాట్స్ అయితే అమ్ముకునే అవకాశం వుందని రూములు అయితే అమ్ముకోలేమని, ఫ్లాట్స్ అయితే ఎన్‌క్యాష్ అయ్యే అవకాశము ఎక్కువ అని, బిల్డర్‌ను పట్టుకోవాలంటే 10 రోజులకు, 15 రోజులకు ఒకసారి దొరుకుతాడని, అతను నాకు రూ. 2,200/- ఇస్తానంటే ఇచ్చి వేసినానని, అతను రూ. 2,600/-కి మీ దగ్గర తీసుకుంటాడని తనకు తెలవదని చెప్పినాడని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, మనకు అది గెస్ట్ హౌస్ క్రింద కొంత ఇన్‌వెస్ట్‌మెంట్ చేసి వున్నారని, ఇపుడు కొంత 3, 4 లక్షలు ఖర్చు అయినా కూడా, అతని ఒరిజినల్ ప్లాన్ ఫ్లాట్స్ క్రింద ఏది వుందో, దానిని కంటిన్యూ చేస్తే, ఫ్యూచర్‌లో మనం అమ్ముకోవాలన్న ఈజీగా వుంటుందని అనుకున్నామని, అది కార్యవర్గముకి పెట్టి అందరి అభిప్రాయం తీసుకుందామని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఏదో ఒకటి గెస్టుహౌస్‌గాని, ఫ్లాట్స్‌గాని మా ఆస్థి మాకు ఇచ్చేయమని అడుగుతున్నామని, బిల్డర్ ఏలికేస్తే, కాలికి వేస్తుంటారని, అతను మొదటి రోజు 3,4 లక్షలు ఎక్స్‌ట్రా అవుతుందని అన్నాడని, ఇపుడు అన్ని కట్టేశాను రూ. 20 లక్షలు అవుతుందని అంటాడని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మనకు ఇకముందు ఎటువంటి కమిట్‌మెంట్ ఖర్చు లేకుండా రిస్ట్రక్చర్‌కి మనమేమి ఖర్చు పెట్టకుండా, ఇపుడు వున్నది ఎలా ఫినిష్ చేస్తాడో అలా చేయమని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, గెస్ట్‌వింగ్ కట్టేస్తున్నారని, ఎ.సి.లు కూడా ఆ బిల్డింగ్‌కి కొనినారని, అవి కూడా ఇపుడు అక్కడ లేవని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఆ బిల్డింగ్‌ను ఫ్లాట్స్‌గా చేసేందుకు కార్యవర్గము ఒప్పుకుంటుందని, దీనిమీద ఇంక చర్చలేకుండా పాస్ చేయమని తెలిపినారు. బిల్డింగ్‌ను ఫ్లాట్స్‌గా చేయుటకు కార్యవర్గం అంగీకరిస్తూ, దీని మీద వారితో మాట్లాడి సార్ట్‌అవుట్ చేద్దామని, శ్రీ పురందర్‌కు షోకాజ్ నోటీస్ ఇచ్చి, యాక్షన్ తీసుకుంటామని తెలిపినారు.

<u>**ఉత్తర ప్రత్యుత్తరాలు :**</u>

1) స్క్రూటిని కమిటీని కార్యవర్గము ఏర్పాటు చేయలేదని, దానిని జనరల్‌బాడీలోనే చేయాలని, లీగల్ ఓపినియన్ అని గౌరవకార్యదర్శి తెలిపినారు.

2) ఫైట్ మాస్టర్ గురించి రెగ్యులర్‌గా ఫిర్యాదులు వస్తున్నవని, షూటింగ్ డిస్టర్బ్ చేస్తున్నారని, ఒక మీటింగు పెట్టి సార్ట్‌అవుట్ చేసినామని, ఈనెలలో రెండు, మూడు మీటింగులు పెట్టినాక మరలా చెబుతామని, 'బాహుబలి-2' ఒక సమస్య వచ్చి పిలిపించి మాట్లాడాల్సి వచ్చినదని, పర్సంటేజ్ బేసిస్‌గాని, ఇంటర్నేషనల్‌లో వీళ్ళని వాడకపోయినా, వాళ్ళకి డబ్బులు కట్టాలని, బత్తాల విషయము చెన్నయ్ కావాలా, ఇక్కడ కావాలా అని అడిగితే ఇక్కడే కావాలని అడిగినారని, అపుడు మనం వేతనాలు, ఇంక్రిమెంట్ ఇక్కడ చేసినామని, ఇపుడు చెన్నయ్ వాళ్ళది రూ. 50/- ఎక్కువ వుంటే, ఇపుడు దానిని క్లయిమ్ చేస్తున్నారని, దానికి నేను ఒప్పుకోలేదని, దాని మీద మీటింగు జరుగుచున్నవని, తరువాత కార్యవర్గము లోపు రావచ్చునని అనుకుంటున్నానని తెలిపినారు.

3) లోకల్ డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ వారు యాంటి వీడియో పైరసీ రైడ్ జరిగినపుడు కోపరేట్ చేయాలని తెలిపినారు.

4) మెసర్స్ రామకృష్ణ డీలక్స్ డి.టి.యస్, పాకాల, చిత్తూరు జిల్లా ఇక ముందు థియేటర్‌లో గాని ఎక్కడా గాని ఏవిధంగా జరగకుండా మేము అబ్జర్వ్ చేస్తాము అనే విధంగా లెటర్ వ్రాసి ఇచ్చినారని, ఒక సభ్యుడు తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, మేనేజర్లు, స్టాఫ్ లెటర్స్ వ్రాస్తే అంగీకరించమని, థియేటర్ ప్రొపైటర్‌గా అతనే లెటర్ వ్రాయాలని వారికి చెప్పవలసినదిగా తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, పైరసీ థియేటర్‌లో జరిగినదా లేదా ఆపరేటర్ రూములో నుండి జరిగినదా యుయఫ్‌ఓ వారి నుండి తెలుసుకొనవలసినదిగా తెలిపినారు.

5) తిరుపతి ఆఫీసు బిల్డింగ్ రెంట్ పెంచవలసినదిగా కోరినారని, తెలుపగా, ఇంకొక 6 నెలలు గడువు అడగవలసినదిగా, బిల్డింగ్‌ను 2 సంవత్సరాలది 3 సంవత్సరాల వరకు ఆగవలసినదిగా తెలిపినారు.

6) ఫార్‌మేషన్ ఆఫ్ తెలంగాణా సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనే లెటర్ వచ్చినదని, తెలుపగా వాళ్ళ రైట్స్ వాళ్ళకి వుంటవని, ఒక ఇండస్ట్రీ ట్రేడ్ బాడీగా వాళ్ళ కాన్ఫిడిరేషన్‌లో మెంబర్ అవ్వాలని తెలిపినారు.

7) యఫ్‌యఫ్‌ఐ 2016కి మనం ఛాంబరు నుండి డిస్ట్రిబ్యూటర్ సెక్టారు నుండి ఇద్దరిని, ప్రొడ్యూసర్ సెక్టారు నుండి ఒక్కరిని, ఎగ్జిబిటర్ సెక్టారు నుండి ఇద్దరిని, స్టూడియో సెక్టారు నుండి ఒక్కరిని నామినేట్ చేయవలసి వున్నదని, మీ సెక్టారు నుండి రెకమెండ్ చేసి ఆఫీసుకి వస్తే మనం లెటర్ పంపిద్దామని తెలిపినారు.

8) గెస్ట్‌వింగ్ సర్వీస్ బాయ్స్‌కి ఇపుడు తెలంగాణ లేబర్ డిపార్ట్‌మెంట్ ప్రకారము వాళ్ళకు వేతనము పెంచాలని పెట్టినారని, అవుట్‌సోర్సింగ్‌లో వాళ్ళు పెట్టిన దాని ప్రకారము చూసి చేయవలసినదిగా అధ్యక్షులు సూచించినారు.

9) ఫార్మర్ లీగల్ అడ్వయిజర్ డా॥ ఐ. సుజాత తన 2013 నుండి 2015 వరకు మొత్తం 19 కేసులకు మొతం కలిపి రూ. 50,000/- బిల్లు పంపినారని, దానిని పరిశీలించి చేస్తామని తెలిపినారు.

10) హాలిడేస్ లిస్టు ఆమోదించుట.

తెలంగాణా ప్రభుత్వము 3 హాలిడేస్ ఎక్కువ వున్నదని, ఆంధ్రా గవర్నమెంట్‌లో 3 హాలిడేస్ తక్కువ వున్నవని, ఈ హాలిడేస్ లిస్టు మనం ఫాలో అవుతున్నపుడు, షూటింగ్‌లు ఆంధ్రాలో జరిగితే, ఇక్కడ హాలిడేస్‌ను క్లయిమ్ చేయడం జరుగుచున్నదని, అలాగే ఇక్కడ జరిగినపుడు కూడా కొన్ని ఇష్యూలు జరుగుచున్నవని, ఇటువంటపుడు డబుల్ బత్తాలు క్లయమ్ దగ్గర క్లాష్ వస్తున్నవని, మనం ముందు నుండి కూడా గవర్నమెంట్ హాలిడేస్‌ను ఫాలో అవుచున్నామని, కనుక అది చూసి చెపుదామని తెలిపినారు. తదుపరి 2016 సంవత్సరపు హాలిడేస్ లిస్టుని కార్యవర్గం ఆమోదించడమైనది.

11) శ్రీ బి. సత్యనారాయణగౌడ్ కార్యవర్గ మెంబర్‌గా కోఆప్ట్ చేసుకొనుటకు ఇచ్చిన రిక్వెస్ట్ గురించి మాట్లాడుచూ, బైలా ప్రకారము సీరియల్‌లో వున్న మెంబర్‌ను కోఅప్ట్‌ను రిజైన్ చేసిన వ్యక్తి స్థానములో తీసుకోవాలని లేదని, కార్యవర్గము ఇంతకు ముందే శ్రీ సునీల్ నారంగ్‌ను కోఆప్ట్ చేసుకొనినది కావున ఇపుడు శ్రీ బి. సత్యనారాయణగౌడ్‌ను ఆ స్థానములో తీసుకొనుటకు కుదరదని లీగల్ ఒపీనియన్‌గా గౌరవకార్యదర్శి తెలిపినారు.

గౌరవకార్యదర్శి విజయవాడ ఆఫీసు గురించి మాట్లాడుచూ, విజయవాడ గౌరవకార్యదర్శి 3 ఫిర్యాదులు లెటర్స్ పంపినారని, షాకోజ్ నోటీసులు ముగ్గురు స్టాఫ్‌కు ఇస్తే, ఒక అతను రిప్లయి ఇచ్చినాడని, ఇంకా ఇద్దరు నుండి రిప్లయి రావలసి వుందని, అలాగే ఒక ఫిర్యాదు నేరుగా ఛాంబరుకు వచ్చినదని, మంగళగిరి కృష్ణవేణి అనే ఒక ఆవిడ శ్రీ ముక్తేశ్వరరావు మీద నేరుగా ఒక ఫిర్యాదు ఇచ్చినదని, నన్ను అన్యాయంగా తీసివేసినారని, నన్ను మరలా చేర్చుకోవాలని, తెలుపుచూ ఒక లెటర్ పెట్టినదని, శ్రీ సుబ్బారావు అనే అతనికి షాకోజ్ నోటీసు ఇస్తే, అతను రిప్లయి ఇచ్చినాడని, ఎలక్ట్రిషియన్ సత్యనారాయణ అనే అతనికి షాకోజ్ నోటీసు ఇచ్చినారని, శ్రీమతి చంద్రమ్మ అనే ఆమెకు షాకోజ్ నోటీసు ఇచ్చినారని, మనం అందరి స్టాఫ్‌ను టెన్త్‌క్లాస్ సర్టిఫికేట్స్ సమర్పించమని, మరల అతను 45 రోజుల నుండి లీవ్ లెటర్ కూడా పెట్టకుండా లీవులో వుంటే సంజాయిషీ అడిగినామని, అతను టెన్త్‌క్లాస్ సర్టిఫికేట్ లేదని, పోయినదని, అంటే స్కూల్‌కి వెళ్ళి తెచ్చుకొనవచ్చునని తెలిపినానని, కాని అతను ఏమాత్రం కోపరేటివ్‌గా లేడని, అందుకని వ్రాతపూర్వకముగా అడిగినామని, అది ఇంకా పెండింగ్‌లోనే వున్నదని, కాని అక్కడ విజయవాడ ఆఫీసులో గత 2,3 నెలల నుండి ఇష్యూ ఒకటి జరుగుతున్నదని తన అభిప్రాయమని, ఇక్కడ చాలా సీనియర్ మెంబర్స్ వున్నారని, వీరందరు ఇంతకు ముందు విజయవాడ ఆఫీసును నడిపిన వాళ్ళేనని, మన ఇండస్ట్రీకి, చాల పాతదైన విజయవాడ ఆఫీసు ఒక ప్రెస్టేజియస్ ఆఫీసు అని, ఇక్కడ కూర్చొనిన మాకు, అక్కడ ఏం జరుగుచున్నదో తెలవదని, కానీ అక్కడ జరుగుతున్న విషయములలో కనీసం 10శాతమైనా కరెక్ట్ వుంటదని, ఆ పది శాతమైన కంప్లయింట్స్ అయినా అక్కడ జరగకూడదని, దీనికి ముందు 3రోజుల క్రితం కూడా అక్కడ ఒక విషయం జరిగినదని, పోలీసులు కంపౌండ్‌లోకి వచ్చి కొంతమందిని అరెస్ట్ చేసినారని, ఇటువంటివి కొన్ని మా నోటీసుకి వస్తున్నావని, కొన్ని మా నోటీసుకు రావడం లేదని, శ్రీ ఉషాబాలక్రిష్ణ రూముకు డొనేట్ చేసినారని, అతను 3 లెటర్స్ ఇచ్చినారని, ఆ లెటర్స్ తీసుకొనిన అతను అవుట్‌సైడర్ అని, వారు డ్రింక్ చేస్తూ పేకాట ఆడుతున్నారని, అదే టైంలో పోలీసులు వచ్చినారని, వారు క్యాష్ కూడా పట్టుకొని వారిని, కొంత క్యాష్ చెల్లాచెదురుగా పడిపోయినదని, పోలీసులు వెళ్ళిపోయిన తరువాత ఆ క్యాష్‌ను కలెక్ట్ చేసి డిస్ట్రిబ్యూట్ చేసినారని, ఆ డిస్ట్రిబ్యూషన్‌లో కూడా కొంత డిస్ప్యూట్ జరిగినదని, ఇటువంటివి అక్కడ జరుగుచున్నవని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, తను అక్కడ సెక్రటరీగా వున్నపుడు కూడా రూములలో పేకాట ఆడుతుంటే బ్యాన్ చేసినామని, అపుడు రూములు ఖాళీగా వుంటున్నవని, మన వాళ్లు చెబితే అలాగని, వ్రాసి ఇవ్వమనినానని, కాని ఇక్కడ ప్రతి వారికి ఒక గాడ్‌ఫాదర్‌లాగా ఒకరున్నారని, ఇక్కడ ఇన్ని జరుగుచున్నవని స్టాఫ్‌ను తీద్దామంటే వాళ్ళకు ఇంకొక గాడ్‌ఫాదర్ వుంటాడని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, మనం పాలిటిక్స్ గురించి మాట్లాడవద్దని, విజయవాడ ఆఫీసు ఒక ఛాంబరు ఆఫీసు లాగా, సరిగా నడవాలని, ఇది ఎలా జరగాలి అంటే, మనం అందరం కలెక్టివ్ పనిచేస్తే అవుతుందని, ఇది ఎక్కడో ట్రాక్ తప్పినదని, దీనిని మీరు మనం ట్రాక్ మీదకు తీసుకురావాలని, ఛాంబరు అనేది మన బిజినెస్ చేసుకునేందుకని, ఎటువంటి రిక్రియేషన్ కూడా ఛాంబరులో అనుమతించబడదని, వాటికి బయట క్లబులు ఉన్నవని, ఇంతకు ముందు అది ఎలా ఏర్పాటు చేసినా కూడా, అది ఇపుడు ఇన్ని ఇష్యూకి కారణము అవుచున్నదని, కనుక వీటి మీద అన్నింటి మీద క్షుణ్ణంగా పరిశీలించి ఆలోచించి చేయగలిగితే బాగుంటుందని తెలిపినారు. ఈ విజయవాడ ఆఫీసు ఫ్యూచర్‌లో హెడ్‌ఆఫీసు అయ్యే అవకాశము ఉన్నదని, ఇపుడు మనం ఈ స్టేట్‌లో ఉన్నామని తెలిపినారు.

ఇకముందు నుండి అన్ని బ్రాంచ్ ఆఫీసులకు, అక్కౌంట్సు బుక్స్ అన్ని రకాల ఓచర్స్, గెస్ట్‌వింగ్ బిల్లు బుక్స్, గెస్ట్‌అరైవల్ రిజిష్టర్, రసీట్స్, శాలరీ రిజిష్టర్ అన్ని ఇక్కడ ప్రింటు చేసి, ఇక్కడ నుండే పంపబడతవని, అడ్మినిస్ట్రేషన్ ప్రకారము ఇక్కడ తీసుకొనిన నిర్ణయమని గౌరవకార్యదర్శి తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, రాబోయే రెండు మూడురోజులలో, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం బ్రాంచ్ ఆఫీసులలో ఇష్యూస్ ఏమేమి వున్నవో ఒక లిస్టు ప్రిపేర్ చేసి, వాట్లిలో వున్న నిజనిజాలను చూడమని, అలాగే ప్రతిదానికి ఒక సొల్యూషన్ కనుగొనమని, కొందరు సభ్యుల అక్కడ కెమెరాలు పెడితే సాల్వ్ అవుతుందంటున్నారని, అవసరమయితే మూడు ఆఫీసులను విజిట్ చేసి, ఒక మాస్టర్‌లిస్ట్ చేసి సార్ట్‌అవుట్ చేయవలసినదిగా గౌరవకార్యదర్శికి సూచించినారు. ఇక్కడ కార్యవర్గ మెంబర్‌కి ఎవరికైనా ఏదైనా ప్రాబ్లమ్ వుందంటే, ఒక అనుకూలమైన సలహా ఇవ్వవలసినదని, ఇక్కడ ఈగోలు, పాలిటిక్స్, ఇష్యూలు వుండవద్దని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, దానికి సంబంధించి వెంటనే అమలు చేసేందుకు, ప్రెసిడెంట్, సెక్రటరీకు, కార్యవర్గం ఏ నిర్ణయం అయినా తీసుకునే పవర్ మేము కల్పిస్తూ, తాను ఒక రిజల్యూషన్ మూవ్ చేస్తున్నానని, దానికి ఎవరికైనా అబ్జెక్షన్ వుంటే చెప్పవలసినదిగా కోరినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మనం బ్రాంచ్ ఆఫీసులో బిల్డింగ్ కమిటీ వున్నదని, ఆ కమిటీ ఇటువంటి ప్రాబ్లమ్స్‌ను చూస్తుందని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, అటువంటిది ఏదైనా వుంటే చూద్దామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మాట్లాడుచూ, ఈరోజుల్లో గూగుల్‌డ్రైవ్ 15జి.బి వరకు వాడుకునే అవకాశము వుందని, రూము బుకింగ్స్ అని గూగుల్ డ్రైవ్‌లో చేస్తే, ఎవరు ఎపుడు కావాలన్నా కూడా ఇన్‌స్పెక్ట్ చేసుకునే వీలున్నదని, ఈ టెక్నాలజీని వాడుకోవాలని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, గూగులు డ్రైవ్ ఒక రూము బుకింగ్ గురించి మాత్రమే చెప్పగలగుతుందని, అక్కడ జరిగే అవకతవకలను అది చెప్పలేదని, అవసరమయిన చోట ఆ టెక్నాలజీని వాడదామని, రూములో డ్రికింగ్ చేయకూడదంటే, అలాగే చేద్దామని మన మెంబర్స్ ఎవరైనా డ్రిక్ చేయాలనుకుంటే దాని గురించి తీసుకోవలసిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, రాబోయే వారం పదిరోజులు మనం అక్కడ బుకింగ్స్ ఆపివేయించి, అక్కడ ఏమేమి జరుగుచున్నవో అవన్ని లిస్టు చేసి, దాని ప్రకారము చేద్దామని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఇప్పటి దాకా వచ్చిన ఫిర్యాదులు అన్నింటిని క్రొనోలాజికల్‌గా లిస్టు చేసి, ఒక్కొక్క ఫిర్యాదుకి ఒక్కొక్క సొల్యూషన్స్ చూసి, అన్నింటికి సొల్యూషన్స్ కనుగొందామని, జనరల్‌గా మాట్లాడితే జనరల్‌గానే వుంటుందని, డ్రంకింగ్ ఒక సమస్య, మనం సాల్వ్ చేస్తామా లేదా, ప్లేయింగ్ కార్డ్స్ ఒక సమస్య, బుకింగ్‌లు చేసి మనీ కలెక్ట్ చేస్తున్నారా, ఆఫీసు టైం మెయింటినెన్స్ చేయకుండా ఆఫీసు తరువాత ఆడుతున్నారా, మన ఎంప్లాయిస్  సర్టిఫికేట్ లేకుండా పని చేస్తున్నారా, ఇటువంటి ప్రాబ్లమ్స్ అన్నింటిని ఒక లిస్టు చేసి, వాటికి సొల్యూషన్ చేయగలమా లేదా చూడాలని, అక్కడ మానిటర్ చేసే మనుషులు వున్నారా, లేక బిల్డింగ్ కమిటీని పెట్టాలా, ఇన్‌స్పెక్షన్ కమిటీ లాంటిది పెట్టి, ఆ ఇన్‌స్పెక్షన్ కమిటీ రిపోర్టుని మంత్లీ ఒకసారి ఇవ్వమన్నారని తెలిపినారు.

గౌరవకార్యదర్శి (విజయవాడ) మాట్లాడుచూ, శ్రీ ముక్తేశ్వరరావు వెళ్ళేనాటికి క్యాష్ బుక్ రెడీగానే వున్నదని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, శ్రీ ముక్తేశ్వరరావు ఎవరని, అతని టెన్త్ క్లాస్ సర్టిఫికేట్స్ ఏమిటని అడిగినారు.

అతను రిటైర్డ్ ఏజ్డ్‌పర్సను అని గౌరవకార్యదర్శి తెలిపినారు. అటువంటపుడు అతనిని తీసివేయవలసినదిగా అధ్యక్షులు తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, వెంటనే రిజైన్ చేయవలసినదిగా మనము అడుగుదామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, అతను వెళ్ళిపోయినాడు కదా, రిజైన్ చేయమంటున్నారేమిటని అడిగినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, శ్రీ ముక్తేశ్వరరావు ఒకసారి పనిచేసి వెళ్ళిపోయినాడని, తరువాత మళ్ళీ వచ్చినాడు, ఇపుడు హెల్త్ బాగాలేదని, అతని మీద చాలా ఫిర్యాదులు కూడా వున్నవని, మనం ఇంతమందిమి ఒక్కరి గురించి ఇంత టైం వేస్ట్ చేయడం అనవసరమని, మనం అతనిని రిజైన్ చేయమని అడుగుదామని, అక్కడ ఏదైనా ప్రాబ్లమ్ వుంటే, మనం ఇక్కడ నుండి ఒక స్టాఫ్‌ని అక్కౌంట్స్ అన్ని చూసేందుకు పంపి ఇష్యూ సార్ట్‌అవుట్ చేద్దామని తెలిపినారు.

కొందరు సభ్యులు అక్కడ కొన్ని సమస్యలు వున్నవనగా అధ్యక్షులు మాట్లాడుచూ అక్కడ వున్న వాళ్ళని హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ చేయమని తెలిపినారు. ఇపుడు ఉన్న సెక్రటరీని, మాజీ సెక్రటరీని, అంతకు ముందు సెక్రటరీని విజయవాడలో వున్న ఇష్యూలు వ్రాసి ఇవ్వవలెనని, వ్యక్తిగత విషయాలు కాకుండా ఆఫీషియల్‌కు సంబంధించిన విషయాలను వ్రాసి ఇవ్వవలెనని తెలిపినారు.

గౌరవకార్యదర్శి మాట్లాడుచూ, ఇపుడు ఏ నిర్ణయం తీసుకొనినా కూడా ఆఫీసు బాగుండాలని తీసుకునే నిర్ణయం అని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, ఏదైనా ఆఫీసు స్మూత్‌గా రన్ అవ్వాలని, అక్కడ వుండే కళ్యాణమండపము సరిగా రెంట్‌కి ఇచ్చుకోవడం, ఎవరైనా మంచి ఐడియా ఇచ్చి బిల్డింగ్‌ను పడగొట్టి, 5స్టార్ బిల్డింగ్ కడదామంటే కడదామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, మనం కళ్యాణమండపం ఇచ్చినపుడు రూముకి ఇచ్చే పవరు కూడా దాంట్లోకే వెళుతున్నదని, అపుడు కళ్యాణమండపానికి ఎక్కువ పవర్ అవుచున్నదని, అది అడిగిన వారికి ఇపుడు ఏదో డిస్కౌంట్ ఇచ్చి చేస్తున్నారని, అది ఫ్యూచర్‌లో ప్రాబ్లమ్ అవుతుందని, దానికి సపరేట్‌గా చేయించాలంటే ఒక లక్ష పైన ఖర్చు అవుతుందని తెలిపినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, డబ్బు గురించి ఆలోచించవద్దని, కొన్ని తప్పవని, కెమెరాలు ఇటువంటివన్ని పెట్టేయవలసిందిగా తెలిపినారు. మీరు ఐదుగురు మెంబర్స్ ఇక్కడే వున్నారని, మీరు అన్ని పాయింట్స్ క్లియర్‌గా వ్రాసిస్తే చేసేద్దామని తెలిపినారు.

ఒక సభ్యుడు మాట్లాడుచూ, ఈస్ట్‌గోదావరి మెంబర్స్ ఈసారి కార్యవర్గ సమావేశము రాజమండ్రిలో పెట్టమంటున్నారని, దానికి అయ్యే ఖర్చును వారు భరిస్తామంటున్నారని, కనుక వచ్చే కార్యవర్గ సమావేశము రాజమండ్రిలో పెట్టవలసినదిగా కోరినారు.

అధ్యక్షులు మాట్లాడుచూ, అలాగయితే ఈసారి కార్యవర్గ సమావేశమును ఈనెల 27వ తేదిన రాజమండ్రిలో జరుగుతుందని తెలిపినారు.

డిజిటల్ వారితో ఈరోజు కూర్చొని 'సి' క్లాస్ సెంటర్స్‌లో వున్న సింగిల్ స్క్రీన్ లిస్టును ఫైనల్ చేయవలసినదిగా కోరినారు.

అధ్యక్షులకు ధన్యవాదములతో సమావేశము ముగిసినది.

Sd/--

(డి. సురేష్‌బాబు) — అధ్యక్షులు

(కె.యల్.దామోదరప్రసాద్)(కె.వి.వి. ప్రసాద్) — గౌరవకార్యదర్శులు

## యాక్షన్ టేకన్ రిపోర్టు : (23-12-2015)

| క్రమ సంఖ్య | విషయము | తీసుకున్న నిర్ణయము | తీసుకున్న చర్య |
|---|---|---|---|
| 1 | నాలుగు బ్రాంచీ కార్యాలయములకు సిసి కెమెరాలు అమర్చుట, ఆఫీసు మరియు గెస్ట్‌వింగ్ సరిగా మెయింటైన్ చేయడం గురించి. | నాలుగు బ్రాంచీ కార్యాలయము లకు సిసి కెమెరాలు అమర్చుట మరియు అక్కడ ఆఫీసు మరియు గెస్ట్‌వింగ్ సరిగా మెయింటైన్ చేయుట గురించి సలహాలు, సూచనలు తీసుకొనుట. | ఈ విషయమై నాలుగు బ్రాంచీ కార్యాలయములకు 8-1-2016 తేదిన లేఖలు వ్రాయడమైనది. |
| 2 | మెసర్స్ సత్యగౌరి మహల్ వారికి శ్రీమతి జీవితా రాజశేఖర్ చెల్లించవలసిన అమౌంట్‌ను గురించి చర్చించడం జరిగింది. | శ్రీమతి జీవితారాజశేఖర్‌కు లేఖ వ్రాయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. | శ్రీమతి జీవితారాజశేఖర్‌కు 5-1-2016 తేదిన లేఖ వ్రాయడం జరిగింది. |
| 3 | 'సి' క్లాస్ సెంటర్స్ విషయము గురించి. | 'సి' క్లాస్ సెంటర్స్ విషయము గురించి చర్చించి, సెంటర్స్ లిస్టును డిజిటల్ కంపెనీల వారికి తెలియజేయాలని నిర్ణయించడమైనది. | 'సి' క్లాస్ సెంటర్స్ లిస్టును 4-1-2016 తేదిన డిజిటల్ కంపెనీల వారికి పంపడమైనది. |
| 4 | శ్రీ బి. సత్యనారాయణగౌడ్, మెసర్స్ పరంజ్యోతి ఫిలింస్ కార్యవర్గంలో తనను నామినేట్ చేయవలసిందిగా కోరినారు. | ఈ విషయమై చర్చించి రిజైన్ చేసిన స్థానంలో వారిని నామినేట్ చేయుటకు కుదరదని, ఆ స్థానములో వేరే వారిని నామినేట్ చేయడం జరిగిందని దీని మీద ఛాంబరు లీగల్ అడ్వయిజరు ఇచ్చిన ఒపీనియన్‌ను కార్యవర్గము నకు తెలియజేయడమైనది. | ఆ ప్రకారంగా శ్రీ బి. సత్యనారాయణ గౌడ్ కు 28-12-2015 తేదిన లేఖ వ్రాయడమైనది. |
| 5 | ఛాంబరులో కొన్ని కన్సిలియేషన్ అవార్డులు ఇచ్చిన విషయం గురించి. | ఈ విషయమై వివరముగా చర్చించి ఇక్కడ ఇచ్చిన అవార్డుల విషయం తెలంగాణా స్టేట్ ఫిలిం ఛాంబరు ఆఫ్ కామర్స్‌కు, శ్రీ వి. వీరినాయుడుకు తెలియజేసి, వారిని కూడా కోఆపరేటివ్ చేయుమని లేఖ వ్రాయాలని నిర్ణయించడం జరిగింది. | ఆ ప్రకారంగా శ్రీ వి. వీరినాయుడు కు 8-1-2016 తేదిన లేఖ, తెలంగాణా స్టేట్ ఫిలిం ఛాంబరు ఆఫ్ కామర్స్‌కు 11-1-2016 తేదిన లేఖ వ్రాయడమైనది. |
| 6 | తిరుపతి ఆఫీసు రెంట్ పెంచవలసిందిగా మరియు లీజు పిరియడ్‌ను పొడిగించుట గురించి. | ఈ విషయమై చర్చించి, ఇంకొక ఆరు నెలలు గడువు అడగవలసిందిగా, అలాగే లీజు పిరియడ్‌ని 2 సంవత్సరముల నుండి 3 సంవత్సరాల వరకు చేయవలసిందిగా నిర్ణయించడం జరిగింది. | ఆ ప్రకారంగా తిరుపతి ఆఫీసుకు 8-1-2016 తేదిన లేఖ వ్రాయడమైనది. |

## యాక్షన్ టేకన్ రిపోర్టు : (23-12-2015)

| క్రమ సంఖ్య | విషయము | తీసుకున్న నిర్ణయము | తీసుకున్న చర్య |
|---|---|---|---|
| 7 | తిరుపతి బిల్డింగ్ గురించి. | ఈ విషయమై వివరముగా చర్చించి ప్రసుత్తము ఉన్న బిల్డింగ్‌ను ఫ్లాట్స్ గా చేయుటకు కార్యవర్గం అంగీకరిస్తూ దీని మీద బిల్డర్‌తో మాట్లాడుటకు, అలాగే శ్రీ పురందర్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చుటకు నిర్ణయించడము జరిగింది. | ఈ విషయమై శ్రీ వి. పురందర్‌కు షోకాజ్ నోటీసును 11-1-2016న పంపించడము జరిగింది. |